నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
మంగళవారం | 5 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ప్రారంభోత్సవానికి పంచాయతీ భవనం సిద్ధం





నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని చిన్న రేవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నదని గ్రామ సర్పంచ్ బుజ్జి చంద్రమౌళి అన్నారు.అదే విధంగా క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవానికి కూడా సిద్ధంగా ఉందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రచ్చబండ, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు గ్రామ సర్పంచ్ బుజ్జి చంద్రమౌళి తెలిపారు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు సారథ్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు అన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు ఈనెల 10వ తేదీన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరగనున్నట్లు అని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని సంగాయపల్లి గ్రామానికి చెందిన మూలగుంట నర్సింలు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న.తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ తాను అందుబాటులో లేకపోవడంతో తన అనుచరుల ద్వారా మాజీ ఎంపీపీ కొమిరే లక్ష్మయ్య,మాజీ ఎంపీపీ అలివేలు అనురాధ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 5000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడొద్దు టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కొత్త గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిజ్ఞానులు గురువులు

విశ్వ మానవ ప్రపంచంలో మనిషికి విజ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులు. రాతి యుగం నుంచి రాకెట్‌ను ప్రయోగించేదాకా ప్రపంచ విజ్ఞానాన్ని తెలియజేసేది గురువులే. పాతిక రోజుల క్రితం చంద్రమండలం మీదికి అడుగుడిన చారిత్రక నేపథ్యంలో మనం ఉన్నాం. మానవ విజ్ఞానానికి మూలకారకులు అయినా గురువులను గౌరవించడం మన ప్రథమ కర్తవ్యం గా భావించాలి.గురువు ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానమనే వెలుగులు పూయిస్తాడు. శిష్యుడిలో నైపుణ్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి విజయానికి సరైన మార్గాన్ని చూపిస్తాడు. అలాంటి గురువుని జీవితాంతం గుర్తు పెట్టుకోవడం, వారికి కృతజ్ఞతలు చెప్పడం మన కర్తవ్యం. ఏటా సెప్టెంబర్ 5 'ఉపాధ్యాయ దినోత్సవం' అందరికీ ఆ అవకాశాన్ని ఇస్తుంది. సెప్టెంబర్ 5న ప్రత్యేక కథనం .

- గురువులు లేనిదే జీవితం అంధకారం
- విజ్ఞానం వైపు ప్రయాణింప చేసేది వీరే
- నేడు ఉపాధ్యాయ దినోత్సవం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా సెప్టెంబర్ 5 న జరుపుకుంటారు. ఆయన గొప్ప పండితులు, భారతరత్న గ్రహీత, దేశ మొదటి ఉప రాష్ట్రపతి, స్వతంత్ర భారత దేశానికి రెండవ రాష్ట్రపతి. సెప్టెంబర్ 5 1888 లో ఆయన జన్మించారు. ఆయన గొప్ప విద్యావేత్త, న్యాయవాది అన్నింటికంటే గొప్ప ఉపాధ్యాయుడు. మొదటి ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 5, 1962న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు జరుపుకున్నారు. అప్పటి నుంచి ఏటా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇలా జరుపుకోవడం వెనుక కారణం ఉంది. డాక్టర్ రాధాకృష్ణన్ 1962లో భారత రాష్ట్రపతి అయ్యారు. సెప్టెంబర్ 5 న ఆయన పుట్టినరోజు వేడుకలు జరుపుకునేందుకు అనుమతి ఇవ్వమని ఆయన సన్నిహితులు, విద్యార్థులు సంప్రదించారట. అప్పుడు ఆయన నా పుట్టినరోజుని జరపడం కంటే సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే అది నాకు గర్వకారణం అన్నారట.' ఆయన అభ్యర్థనతో భారతదేశం సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటోంది.



(ఫైల్ ఫోటో)

విద్యా రంగం సమస్యలు పరిష్కారం చేయాలి



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి. ము ఖ్యంగా బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించి విద్యా రంగాన్ని బలోపేతం చేయ డానికి పూనుకోవాలి. నిర్బంధ ఉచిత విద్య తో పాటు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయడం ద్వారానే ఉపాధ్యాయులను గౌరవించినట్లు అవుతుంది.

గడుసు జ్యోతి ఉపాధ్యాయురాలు,
నెల్లికుదురు తాడూరు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



పాలకవర్గాలు విద్యారంగంపై పెట్టు పెట్టుబడి వృధాగా భావిస్తున్నారు. అందుకే ప్రతి ఏటా విద్యారంగంపై పెట్టే బడ్జెట్ను తగ్గిస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో ప్రజలకు ఇష్టం లేని పాఠ్యాంశాలను పుస్తకాలలో చేర్చుతున్నారు. నూతన జాతీయ విద్యా విధానం ప్రజాస్వామ్యానికి లౌకిక తత్వానికి గొడ్డలి పెట్టుగా ఉంది. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడమే గాక ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. విద్యార్థిని నిత్య నూతన చైతన్యవంతుడిగా తీర్చిదిద్దడానికి పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి. అప్పుడే ఉపాధ్యాయులను గౌరవించినట్లు అవుతుంది.

ఎం శ్రీధర్ శర్మ
టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి
నాగర్ కర్నూల్

గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణ ను గుర్తించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

డీకే అరుణ ఎమ్మెల్యే ఎన్నిక వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణను గుర్తించాలంటూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇటీవల గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణను గుర్తిస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఈ తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయానికి ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. గద్వాల నుంచి డీకే అరుణ ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లుగా ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశం చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీకి లేఖ రాశారు. ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తదుపరి గెజిట్లో ప్రచురించాలని ఈ లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల్ నియోజకవర్గం నుండి బరిలోకి దిగిన డీకే అరుణ సమీప బీఆర్ఎస్ ప్రత్యర్థి కృష్ణమోహన్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే, ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించే అఫిడవిట్‌లో కృష్ణమోహన్ రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని డీకే అరుణ హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణమోహన్ రెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిపై హైకోర్టు అనర్హత వేటు వేసింది. ఆయన ఎన్నిక చెల్లదని.. గద్వాల్ ఎమ్మెల్యేగా డీకే అరుణ గుర్తిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయాన్ని ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

ఆర్థిక సహాయం అందజేత

గండీడ్ : మండల పరిధిలోని జానంపల్లి గ్రామానికి చెందిన బోయిని శేషమ్మ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాసాని వీరేష్ ముదిరాజ్, టీడీపీ జాతీయ కార్యదర్శి, మృతురాలుకుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,తాను అందుబాటులో లేనందున తన అనుచరుల ద్వారా అంత్యక్రియల నిమిత్తము రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు.కార్యక్రమంలో కొమిరె లక్ష్మయ్య ముదిరాజ్ మాజీఎంపీపీ,బోయిని గోపాల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు,కాసాని వీరేష్ టీం సభ్యుడు,కొత్త గోపాల్ ముదిరాజ్. ఉమ్మడి మండలాల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు,చెవుల చంద్రయ్య ముదిరాజ్, గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి భూదేవి,దస్తయ్య,చెవుల వెంకటయ్య. జానంపల్లి తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్వర్ రెడ్డికి ఘన నివాళి

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ ఎస్.జగదీశ్వర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ పటిష్టత కోసం శ్రమించారని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, సీనియర్ నాయకులు ఎన్పీ వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, బి. మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా, లింగం నాయక్, అజ్మత్ అలీ , రమేష్, అవెజ్, పీర్ సాదిక్, చంద్రశేఖర్ , భీంరెడ్డి, కృష్ణయ్య, అబ్దుల్ హక్, జహీర్, నాగరాజు, శ్రీ రామ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రులకు వేతనాలు నిర్ణయించాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గ్రామీణ ప్రాంతాలలో పశువులకు మేకలకు గొర్రెలకు కోళ్లకు కుక్కలకు వైద్యం అందిస్తున్న పశు మిత్రులకు వేతనాలు నిర్ణయించి అందించాలని రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లా పసుమిత్రుల సమావేశం సమరీన్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా తెలంగాణ పసుమిత్రుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి గారు హాజరై ప్రసంగిస్తూ రాష్ట్రంలో సుమారు 3000 మంది పసుమిత్రలు గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు, గొర్రెలకు, మేకలకు ,కోళ్లకు, కుక్కలకు తదితర మూగజీవాలకు వైద్యం అందిస్తున్నారని వారు తెలిపారు. ఎలాంటి వేతనము లేకుండా స్వచ్ఛంద సేవలు అందిస్తున్నారని పసుమిత్రులకు వేతనాలు నిర్ణయించాలని ఆమె డిమాండ్ చేసింది. పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాటిటీ సౌకర్యాలు కల్పించాలని కోరారు., ఐడెంటి కార్డులు , డ్రస్సులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ తక్షణం ప్రభుత్వం వేతనాలు నిర్ణయించాలని లేనిచో ప్రభుత్వంపై పోరాటాల సిద్ధమవుతామని రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమందిని సమీకరించి పోరాటాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇందులో పసుమిత్ర యూనియన్ నాయకురాలు చైతన్య, మంజుల, సమ్రీన్ ,రాజేశ్వరి, సంధ్య, లలిత ,చిట్టెమ్మ భువనేశ్వరి ,సునీత విజయలక్ష్మి పాల్గొన్నారు.

12. 13 తేదీలలో మండల స్థాయి క్రీడలు.

నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈనెల 12 నా బాలానగర్ విద్యార్థినులకు కోకో కబడ్డీ వాలీబాల్ పలు క్రీడలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 13న బాలురు 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల లోపు గల విద్యార్థిని విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు విద్యార్థిని విద్యార్థులు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను మహబూబ్నగర్ జిల్లా కేంద్రాన్ని క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆశ్రద్ధ వాయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహమ్మదాబాద్

గురుకుల విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వాయిస్తే కఠిన చర్యలు ఉంటాయని రీజినల్ కోఆర్డినేటర్ ఫ్లోరెన్సు రాణి అన్నారు. మండల పరిధిలోని నంచర్ల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తామర గజ్జి సోకిన పత్రికలలో వార్తలు ప్రచూరించడంతో సోమవారం గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పరిసరాలను,భోజన వసతులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు అంటు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఏ ఆరోగ్యం సమస్యలు వచ్చిన వెంటనే వారికి మెరుగైన చికిత్సలు చేయించి తొందరగా ఆరోగ్యం కుదుటపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వాయించడానికి ప్రిన్సిపాల్ వెంకటమ్మకు,స్టాఫ్ నర్స్ కు తెలిపారు. గురుకుల లో గజ్జి తామరత విద్యార్థులు బాధపడుతున్న మాట వాస్తవమేనని... దీనికి హెల్త్ అసిస్టెంట్ వివరణ రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని తెలిపారు. ఇట్టి విషయంపై అధికారులకు నివేదికలో తెలిపారు.

ట్రాఫిక్ అంతరాయానికి అడ్డుకట్ట

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దివిటిపల్లి దగ్గర ఎన్ హెచ్-44 పై ట్రాఫిక్ అంతరాయానికి జిల్లా ఎస్పీ నరసింహ పరిష్కరించారు. సోమవారం 44వ జాతీయ బ్యూటీ పల్లి దగ్గర ప్రతిరోజు వేల సంఖ్యలలో వాహనాల రాకపోకలతో ఎంతో బిజీగా ఉండే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుండదని తెలిపారు., కావున వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన అడిషనల్ రాములు , సంబంధిత అధికారులను దివిటీ పల్లి దగ్గరకి పంపి ట్రాఫిక్ అంతరాయనికి గల కారణాలు స్వయంగా తెలుసుకున్నామన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుక్కుంటామని తెలిపారు. మూడు పోలీస్ స్టేషన్ల నుండి 20 మంది సిబ్బందిని అంతరాయం కలిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకొనుటకు నియమించామన్నారు.రాత్రి సమయంలో సరైన వెలుతురు లేక వాహనాలకు యాక్సిడెంట్ అయ్యే ఆస్కారం ఉన్నందున సరైన వెల్తురు వచ్చేటట్లు లైటింగ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనివార్య కారణాలవల్ల యాక్సిడెంట్ జరిగితే వాహనాలను త్వరగా తొలగించడానికి క్రేన్, జెసిబిలను అందుబాటులో ఉంచుతున్నట్లు వారు తెలిపారు. ఎస్పి వెంట అడిషనల్ ఎస్పీ రాములు, డి సి ఆర్ బి, డీఎస్పీ రమణ రెడ్డి, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, పూర్ సీఐ రామకృష్ణ, మహబూబ్నగర్ రూరల్ ఎస్సై వెంకటేశ్వర్, నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.



కులవృత్తులు లేకుంటే మానవ మనుగడ అసాధ్యం

- బీసీ బందు నిరంతరం కొనసాగిస్తాం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మన సమాజంలో కుల వృత్తులు లేకుంటే మానవ మనుగాడ అసాధ్యం అవుతుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బంధు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బీసీ బందు ఒక నిరంతర కార్యక్రమాన్ని ఈరోజు కూడా 300 మంది లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. మొదట అత్యంత వెనుకబాటుకు గురైన నిరుపేద దళితులకు దళిత బంధు ద్వారా అండగా నిలిచాను తెలిపారు. తర్వాత పేద బలహీన వర్గాలకు అండగా నిలబడి వారిని ఆదుకునేందుకు బీసీ బంధు తీసుకు వచ్చామన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వల్ల చేతి వృత్తులు మరుగున పడ్డాయని తెలిపారు. మా ప్రభుత్వం అన్ని కుల వృత్తులకు అండగా నిలబడుతుందని తెలిపారు. వెనకబడిన జిల్లా అనే దశ నుంచి నేడు రూ.500 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించుకుని స్థానికంగానే కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతోందని పథకాల అమలులో ఎవరైనా లంచాలు అడిగితే వెంటనే ఉన్నాటాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. -కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి రవి నాయక్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కమిషనర్ ప్రదీప్ కుమార్, ఎంపీపీ సుధాశ్రీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



వర్షం రైతన్న హర్షం

- మెట్ట పంటలకు ఊరట
- ఇప్పటికే నష్టపోయిన పత్తి రైతులు
- మిర్చి రైతులకు అధిక లాభం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వాన



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో మెట్ట పంటలకు ఊరట కలిగింది. పత్తి ఎండిపోతున్న దశలో వర్షాలు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే నాటుతున్న మిర్చి పంటకు లాభదాయకమే. ఇప్పటికే సగం నష్టపోయిన పత్తి పంటకు కురుస్తున్న వర్షాల వల్ల ఊరట లభించినట్లు అయింది. వర్షం కురుస్తుండడంతో రైతులు పంటలకు ఎరువులను వేసుకోవడానికి సిద్ధమవు తున్నారు. అయితే యూరియా కొరత ఉండడంతో రైతులు బ్లాకులో కొనుగోలు చేస్తున్నారని తెలుస్తుంది.

నెల రోజులుగా వర్షాలు లేక ఉమ్మడి జిల్లా లో మెట్ట పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. వర్షాధారం మీద సాగు చేసే పంటలకు ప్రతి ఏటా ఇదే పరిస్థితి నెలకొంటోంది. జూన్ మొదటి వారంలో వర్షాలు ఆలస్యం కావడంతో ఖరీఫ్ ఆలస్యంగానే ప్రారంభమైంది. విత్తనం వేసిన తర్వాత వర్షాలు కనుమరుగు కావడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందారు. గద్వాల జిల్లాలో దూది పత్తి విత్తన పత్తి అధికంగా సాగు చేస్తారు. విత్తనాలు నాణ్యవంతంగా ఉండకపోవడంతో పత్తి తోటలను తొలగించిన రైతులు ఇతర పంటలను సాగు చేస్తున్నారు. గట్టు మల్దకల్ ఎర్రవల్లి ధరూర్ అలంపూర్ మండల పరిధిలో ఎక్కువగా పత్తికొండను సాగు చేస్తారు. వర్షాధారం తప్ప ఇతర సాగు వనరులు లేకపోవడంతో రైతులు వర్షం కోసం ఎదురుచూశారు. ఇప్పటికే సగం పంట నాశనం అయ్యింది. మిర్చి పంట సైతం సాగుచేసిన రైతులకు నిరాశ మిగిలింది. కురుస్తున్న వర్షాలు కొంత ఊరట కలిగించిన దిగుబడిలో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని రైతు సంఘాలు తెలిపారు. వనపర్తి జిల్లాలో ఎక్కువగా వేరుశనగ పత్తి పంటలు సాగు చేస్తారు. ఎర్ర భూములు కావడం చేత నీరు అధికంగా అవసరం ఉంటుంది. వర్షాలు లేక పంటలన్నీ ఎండు దశకు చేరుకున్నాయి. పెబ్బేరు పానగల్ వీపనగండ్ల కొత్తకోట మదనాపూర్ మండలాల పరిధిలో వేసిన పంటలకు ఊరట కలిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట కల్వకుర్తి కొల్లాపూర్ నియోజక వర్గాల పరిధిలో రెండు రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. పత్తి పంటను ఇక్కడ భారీగా సాగు చేస్తారు. మిర్చి పంట సైతం అధికంగానే సాగుచేస్తారు. వర్షాలు లేక నెల రోజులుగా బోరుబావుల నుండి నీటిని మళ్లిస్తున్నారు. కాలువ ద్వారా వచ్చే నీరు సైతం ఆలస్యం కావడం చేత రైతులు స్పింకలర్ బిందు సేద్యం ద్వారా నీటిని అందించారు. ఇప్పుడు వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల బాలనగర్ కోయిలకొండ, దేవరకద్ర, మండలాల పరిధిలో పత్తిని అధికంగా సాగు చేస్తారు. నారాయణపేట జిల్లాలో ఊట్కూరు, మరికల్ ,మాగనూరు, కృష్ణ మండలాల పరిధిలో పత్తి కంది పంటను అధికంగా సాగుచేస్తారు. దేశంలోనే పేరు గల కంది పంట ఇక్కడి నుంచి వస్తుంది. దిగుబడిలో కొంత ప్రభావం చూపినప్పటికీ కురుస్తున్న వర్షాల వల్ల నష్టం తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘాలు, రైతులు తెలిపారు.

భారీ వర్షం : రెండు రోజులుగా ఉమ్మడి జిల్లాలో భారీగా వర్షపాతం నమోదవుతుంది. సోమవారం నాగర్ కర్నూల్ లో 12 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా వనపర్తిలో 8 గద్వాలలో 6, నారాయణపేటలో 9 మహబూబ్‌నగర్లో 10 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం సైతం భారీ వర్షం కురుస్తోంది. ఉమ్మడి జిల్లాలో 12 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ఇదే వర్షపాతం మరో రెండు రోజులు ఉంటే చెరువులు కుంటలు నిండాయి.

యూరియా కొరత : వర్షాలు కురుస్తుంటే పత్తి మిర్చి పంటలకు యూరియా అవసరముంటుంది. డీపీపీ యూరియా కలిపి పంటలకు వేస్తారు. మొన్నటి వరకు మార్కెట్లో యూరియా నిల్వలు ఉండేవి. కొంతమంది దళారీ వ్యాపారులు సిండికేట్గా మారి యూరియా కొరత సృష్టించారు. వ్యవసాయ అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. బ్లాక్ మార్కెట్లో ధరలను పెంచి యూరియాను అమ్ముతున్నారు. ప్రభుత్వం స్పందించి కృత్రిమ కొరత లేకుండా చూడాలని రైతు సంఘాలు కోరారు.

నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి : సీపీఐ(ఎం)



జడ్చర్ల : నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, మండల కార్యదర్శి జగన్ అన్నారు. జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తా లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యవసర సరుకుల ధరలు పెరగడం, ఉద్యోగాలు లేక నిరుద్యోగుల ఎదురుచూపులు ఉపాధి పథకానికి కేటాయింపులు కుదించడం తో కూలీల బ్రతుకులు ఆగమాగమైయారని తెలిపారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నాగరాజు, తెలుగు సత్తయ్య, పరుశురాం, సాయిలు, బాల చెన్నయ్య నాయకులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర సీపీఐ(ఎం) నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గుండాల నరసింహులు, బి రాజు, కేశవులు, పాండు,నర్సింలు,అంజిలయ్య నర్సింలు, శంకర్,బాబు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ ఆధారిత పరిశ్రమలదే భవిష్యత్

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



పెబ్బేరు : భవిష్యత్తు అంతా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలదేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పెబ్బేరు మండల కేంద్ర సమీపంలో పురపాలక చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి కి చెందిన శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్ ను మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధర లభించేందుకు ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నది అన్నారు.అందుకు అనుగుణంగా తెలంగాణ వ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు పది వేల ఎకరాలను కేటాయించింది అన్నారు.రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, ఉచిత కరంటు, సాగునీళ్లు అందించి వంద శాతం పంటల కొనుగోళ్లు చేసి రైతుకు అండగా నిలుస్తున్నది అనిదేశ చరిత్రలో రెండు సార్లు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. సకాలంలో రైతులకు ఇబ్బంది కలగకుండా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామని,సాంప్రదాయ వ్యవసాయం, సాంప్రదాయ పంటల నుండి రైతులను బయటకు తీసుకువచ్చేందుకు పంటల మార్పిడి వైపు నడిపిస్తున్నది అన్నారు.తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం మూలంగా ఆయిల్ పామ్ సాగులో దేశంలో తెలంగాణ ద్వితీయ స్థానంలో నిలిచింది.మరో ఏడాదిలో ప్రథమస్థానంలో నిలవనున్నది అని అందుకు గర్వపడుతున్నామన్నారు.ప్రభుత్వ చర్యల మూలంగా తెలంగాణ రైతు ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాడు అని,భవిష్యత్ లో తెలంగాణ రైతు దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నాడు అని అన్నారు.కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలు దేశం దృష్టిని ఆకర్షిస్తున్నాయి మంత్రి అన్నారు.అనంతరం పెబ్బేరు చెలిమిల్ల 5వ వార్డు నుండి బీజేపీని వీడి మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, కౌన్సిలర్ గోపిబాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన 100 మంది .. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఎంపీపీ శైలజ కురుమూర్తి జడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్ పురపాలక వర్గం వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

' విద్యతోనే అన్ని రంగాలు అభివృద్ధి '

నవతెలంగాణ- మదనాపురం



విద్యతోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని ప్రధానోపాధ్యాయులు పావనం చంద్ర శేఖర్ అన్నారు.నేడు ఉపాధ్యాయ దినోత్సవ సంధర్భంగా ఆయన పాఠశాలలో చేసిన సేవలు,కుటుంబ జీవన విధానం,పేద విద్యార్థుల కళ్ళలో వెలుగులు నింపేందుకు తీసుకున్న ఆశయాలు,పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ విధానాలపై నవతెలంగాణతో పలు అంశాల గురించి చర్చించారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పావనం చంద్ర శేఖర్ చెన్నమ్మ,బాలయ్య దంపతులకు జన్మించాడు.చిన్నతనం నుండి వ్యవసాయ కూలీగా పని చేసుకుంటూ ఉన్నత చదువులను చదివి ఉపాధ్యాయుడిగా పట్టు సాధించారు. తల్లితండ్రులు పడ్డ కష్టాన్ని చూసి చలించిన పావనం చంద్రశేఖర్ తమకూ అలాంటి పరిస్తితి కాకుండా మంచి విధానాన్ని ఎంచుకొని ఆదర్శంగా నిలవాలని భావించి ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టినట్లు వెల్లడించారు.వృత్తి రీత్యా 34సంవత్సరాలను పూర్తి చేసుకున్న పావనం చంద్రశేఖర్ 2008లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై ఎందరో చేత మంచి అభిమానాన్ని సంపాదించుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

పానగల్ : రేమద్దుల సింగాయ్ పల్లి, రాజాపూర్,తుర్కదిన్నె వివిధ గ్రామాల నుంచి వనపర్తి జిల్లా కేంద్రానికి విద్యనభ్యసించేందుకు విద్యార్థులు రావడంతో బస్సు సౌకర్యాలు లేక ప్రైవేటు వాహనాలను సంప్రదించడంతో పాటు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని వర్షాకాల ప్రభావంతో విద్యార్థిని విద్యార్థులు బస్సు సౌకర్యాలు లేక తమ చదువులకు ఆటంకాలు వస్తున్నాయని డీఎం గారి ముందు విద్యార్థులు మొర పెట్టుకున్నారు.తక్షణమే తిరుమలాపూర్ గ్రామాల మీదుగా వయ రేమద్దుల మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిఎం వేణుగోపాల్‌ని కోరారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా కమిటీ సభ్యులు కుమార్ మహేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

తెలంగాణగ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక

పానగల్ : పానగల్ మండల కేంద్రంలో మంగళవారం రోజు సిఐటియు అనుబంధ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ పానగల్ మండల నూతన కార్యవర్గం 20 మందితో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో తన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాదగిరి ప్రధాన కార్యదర్శిగా శుక్రుడు కోశాధికారి కిషన్ నాయక్ గౌరవ అధ్యక్షులుగా ఏం బాల్యా నాయక్ వంశం రాము క ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ బాలస్వామి వెంకటయ్య సహా కార్యదర్శిగా కురుమయ్య బాలకృష్ణ కమిటీ సభ్యులుగా గోవింద్ లాలూ నాయక్ తిరుపతయ్య శాంతమ్మ బాలస్వామి, 20 మంది సభ్యులు తో నూతన కార్యవర్గాన్ని ఏగ్రీవంగాఎన్నుకున్నారు.

రెండో దఫా రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

వనపర్తి : సమగ్ర శిక్ష ఉద్యోగులు రెండవ దశ రిలే నిరాహార దీక్షలు సోమవారం పునః ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో మళ్ళీ ప్రారంభించినట్టు సంఘం జిల్లా నాయకులు తెలిపారు. ప్రభుత్వం తరఫునుంచి నిర్ణయం వచ్చేవరకు దీక్షలు చేపడతామని, జోరు వానలో సైతం వర్షాన్ని లెక్కచేయకుండా ఉద్యోగులు సమైక్యతను చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత బార్ కౌన్సిల్ అధ్యక్షులు, వనపర్తి జిల్లా బార్ కౌన్సిల్ కోశాధికారి న్యాయవాది, ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. న్యాయశాఖ తరఫున 33 జిల్లాల్లో జరిగే దీక్షలకు ఎలాంటి ఆటంకం కలిగిన ఎలాంటి దానికైనా మేము మీకు మద్దతుగా ఉంటామని చెప్పి పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్, కోశాధికారి బాలవర్ధన్, వెంకట్, స్వరూప రాణి,వెంకటయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ మొహమ్మద్ వహీద్, రవి, మహిళా అధ్యక్షురాలు అరుణ, కేజీబీవీ నుంచి ప్రశాంతి పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టం

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలో సీనియర్ విలేకరి గా పని చేస్తున్నటువంటి అశోక్ కుమార్ గారిని (15వ వార్షికోత్సవ) సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర కార్యాలయంలో, ఎడిటర్ తాటికొండ కృష్ణ గారు శాలువా కప్పి సన్మానించారు. (33) సంవత్సరాలుగా పత్రిక రంగంలో పని చేస్తున్నందుకు, అశోక్ కుమార్ గారికి పత్రికా రంగం పట్ల ఉన్న అంకిత భావానికి మరియు పత్రికా రంగంలో తను చూపిన ప్రతిభకు గాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరి రామచంద్రరావు తదితరులున్నారు.

రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులుగా ఆవుల రమేష్

వనపర్తి : వనపర్తి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులుగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నేత ఆవుల రమేష్ నియమితులయ్యారు. అథారిటీ చైర్మన్ గా కలెక్టర్, కార్యదర్శిగా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ సభ్యులుగా ఆవుల రమేష్ ఈ పదవుల్లో రెండేళ్లు కొనసాగుతారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి శ్రీనివాసరాజు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు

త్వరలో ఆర్ఎన్ఆర్ సెంటర్‌లో విద్యుత్ ప్రారంభం

రేవల్లి : వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని బండరాయిపాకుల మరియు కొంకలపల్లి గ్రామాలలో గత మూడు సంవత్సరముల నుండి పెండింగ్ లో ఉన్న (ఆర్ఎన్ఆర్) సెంటర్ల విద్యుదీకరణ పనులు ప్రారంభం త్వరలో కాబోతున్నాయని కొంకలపల్లి సర్పంచ్ విశ్వాసనీయ సమాచారం ఇచ్చారు. ఇంతకాలంగా ఈ పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి పేమెంట్ చేయకపోవడమేనని తెలిసింది.ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి నుండి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి 22న పంపించడానికి తగిన ఏర్పాట్లను చేశారు. ఇందుకుగాను కొంకలపల్లి సర్పంచ్ జగదీష్ బండరాయిపాకుల సర్పంచ్ నారాయణ మంత్రికి తమ హర్షం వ్యక్తం చేశారు.

స్థలం కోసం వినతి

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం నందు ఈద్గా మరియు స్మశాన వాటిక మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో మండల ఉపాతహసీల్దార్ చానిక్య కు స్మశాన వాటిక స్థలం గురించి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరులోని సర్వే నంబర్ 474 లో మైనార్టీ సోదరులు అట్టి భూమిని సర్వే చేయించి, స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ సలాం, కమర్ బిన్ సయ్యద్, గని ,క్రముద్దీన్, ఆయుబ్, మో సిన్, తదితరులు పాల్గొన్నారు.



2018 డిసెంబర్ వరకు పంట రుణాలు మాఫీ

• రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ వనపర్తి

రైతులకు కొత్త పంట రుణాలు అందేవిధంగా డిసెంబర్, 12, 2018 నాటికి రైతుల పంట రుణాలు మాఫీ చేసినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రకటించారు. సోమవారం ఎస్.ఎల్.బి.సి లో బ్యాంకర్లతో చర్చించిన తర్వాత సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కె. ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంట రుణాల మాఫీ పై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉండగా నేడు 18.75 లక్షల మంది రైతులకు లక్ష రూపాయల చొప్పున రుణమాఫీ చేసినట్లు ప్రకటించారు. ఇందులో తక్కువ రుణం నుండి ఎక్కువ రుణం ఉన్న వారికి రుణమాఫీ జరిగిందన్నారు. ముందుగా 1.10 లక్షల వారికి తర్వాత 1.15, 1.20, 1.25 లక్షల రుణాలు ఉన్న వారికి క్రమంగా మిగిలిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే అందరికీ రుణమాఫీ ఉంటుందన్నారు. ఆయితే ఈ రోజు చేసిన 18.75 లక్షల మంది లో 17.15 లక్షల మంది రుణ ఖాతాల్లో నేరుగా జమ కావడం జరిగిందన్నారు. మిగిలిన 1.60 లక్షల మంది రైతులకు వివిధ కారణాల వల్ల జమ కాలేదని తెలిపారు. ఇందులోనూ 95 వేల మంది రైతులకు రైతుబంధు ఖాతాల ద్వారా త్వరలో జమ చేయడం జరుగుతుందన్నారు. మరో 48 వేల మందికి ఆధార్ కార్డు ఆధారంగా ఎన్.పి.సి. ఐ సహకారంతో వారి బ్యాంకు ఖాతాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి వారి ఖాతాలో సైతం జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మిగిలిన 16 వేల మందికి మాత్రం ఖాతాదారులు మరణించడం వల్లనో లేక భూమి అమ్ముకోవడం లేదా ఇతర కారణాల వల్ల వారిని గుర్తించలేకపోయామని అన్నారు. అలాంటి వారిని ఆయా జిల్లాలలో లీడ్ బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ అధికారి ద్వారా గుర్తించి వివరాలు పంపించాలని సూచించారు. అదేవిధంగా ఈ రోజు జరిగిన రుణ మాఫీ లో 6.54 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగి కొత్త పంట రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 12 లక్షల మంది రైతులకు సైతం బ్యాంకర్లతో మాట్లాడి కొత్త క్రాప్ లోన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎవరికైతే రుణమాఫీ జరిగిందో అలాంటి రైతుల జాబితా వ్యవసాయ అధికారి కి పంపించడం జరిగిందన్నారు అనంతరం ఆసరా పెన్షన్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన వారి స్పౌజ్ ను గుర్తించి ఆసరా పెన్షన్ మంజూరు చేసే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. కొత్త ఆసరా పెన్షన్లు ప్రజాప్రతినిధుల ద్వారా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కారుణ్య నియామకాలు జిల్లాలో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించి విద్యార్హత ను బట్టి జూనియర్ అసిస్టెంట్ లేదా నాల్గవ తరగతి ఉద్యోగులుగా నియామకాలు చేయాలని కలెక్టర్లను సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రైతు రుణమాఫీ అయిన రైతులకు కొత్త క్రాప్ లోన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కారుణ్య నియామకాల పై. వివరిస్తూ జిల్లాలో సూపర్ న్యూమరి పోస్టు కింద అర్హత ఉన్న 18 మందికి జూనియర్ అసిస్టెంట్ లుగా కారుణ్య నియామకాలు ఇవ్వడం జరిగిందని ఒకరికి నాల్గవ తరగతి ఉద్యోగిగా నియామకం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, ఆర్డీవో పద్మావతి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింహులు, కలెక్టరేట్ ఎ. ఒ తదితరులు పాల్గొన్నారు.





మహిళా సాధికారతకు కృషి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి : లింగ నిష్పత్తి తగ్గించి మహిళా సాధికారతకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి ప్రజావాణి హాల్లో బెటి బచావో బిటి పడావో, మిషన్ ఇంద్ర ధనుస్సు పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక ప్రాంతంలో ఉన్న పిల్లలు, మహిళలను చూస్తే ఆ ప్రాంతం అభివృద్ధి గురించి తెలిసిపోతుందని చెప్పారు. పిల్లలు ఆరోగ్యవంతులు, మహిళలు ఆరోగ్యంగా సాధికారత తో ఉంటారో అట్టి ప్రాంతం అభివృద్ధి చెందిన ప్రాంతంగా ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా మార్చడానికి ఈ ప్రాంతంలో లింగ నిష్పత్తి తగ్గించి అమ్మాయిలకు ఉన్నత విద్య అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు, రెండవ వారంలో పరిశుభ్రత, మూడవ వారంలో రక్త హీనత పై అవగాహన, మేరీ మట్టి మేరా దేశ్, నాలుగవ వారంలో టీకాల పై అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ఎ.ఎన్.యం. లు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలది ఇందులో ముఖ్య భూమిక పోషించాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ యస్. తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవిశంకర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె నోటీసు

నవ తెలంగాణబి ఆత్మకూర్

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు సిడీ పి ఓ కు డిమాండ్ నోటీసు చ్చారు. జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ.. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కేసీఆర్ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 11న నిరవధిక సమ్మె లోకివెళ్లడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకి 10 లక్షల రూపాయలు, హెల్పర్లకి ఐదు లక్షల రూపాయలు ,జీతంలో సగం పెన్షన్ కింద ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కారం చేయకుంటే నిరువదిక సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ ,విజయలక్ష్మి, రాణి, నిర్మల, స్వర్ణలత, మంజుల, రేణుక, లత తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డులో భూమి కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి మండల పరిధిలోని అంజనేయగిరి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 855 /1 లోని 20 ఎకరాల పొలం ఏకోపాకు నుండి మెట్టుపల్లి వరకు గల భూమిలో బైపాస్ రోడ్డు మూలంగా 20 మంది రైతులకు నష్టం జరుగుతుందని, దీనికి గాని ఆ పేద రైతులను మంత్రి నిరంజన్ రెడ్డి చొరవ తీసుకొని భూమికి బదులు భూమి ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత పట్టా పలాల్లో బైపాస్ రోడ్డు వేయడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ భూమిపై ఆధారపడి జీవిస్తున్నటువంటి వారికి భూమి తప్ప వేరే ఆధారం లేని వీరి నుండి భూమిని లాక్కోవడం దారుణమని వారన్నారు భూమిని వదిలిపెట్టమని రైతులు ఎందరో అధికారుల కాళ్ళు పట్టుకున్నారని, అయినా కూడా భూమి కోల్పోతున్నందువల్ల ఆ రైతులు మా ప్రాణమైన వదిలిపెడతామని కానీ మాకు ఆధారమైనటువంటి భూమిని వదులుకోమని వారన్నారు. అభివృద్ధి పేరిట వేస్తున్నటువంటి ఈ బైపాస్ రోడ్డు వల్ల గిరిజనులైన లక్ష్మణ్ శంకర్ నాయక్ బాలు ,మంగ్య ,కృష్ణ ,గోపాల్ ,రవి ,వెంకటేష్ ,అచ్చయ్య ,జగ్గి రెడ్యా ఎస్సీలకు చెందిన గంధం గట్టయ్య, గంధం పుల్లయ్య, బీసీలకు చెందిన సూగురు ఫకీరన్న సుగురు వెంకటస్వామి 20 మంది బీసీ రైతులు ఉన్నారని వారికి సరైన నష్టపరిహారం చెల్లించి భూమికి బదులు భూమిని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు బిఎస్పి నాయకులు మండల ఉపాధ్యక్షులు కట్టపల్లి బండలయ్య వాలంటీర్ ఫోర్స్ జిల్లా కోకన్వీనర్ సుభాష్ చంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు

పి హెచ్ సి కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

వనపర్తి : నేషనల్ హెల్త్ మిషన్ కింద జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్(డీఈవో), అకౌంటెంట్స్, పబ్లిక్ హెల్త్ మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామ్, మోష, జిల్లా పిహెచ్సీల కాంట్రాక్టు ఉద్యోగుల నేతలు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 510 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,డిఈఓ లను ఎల్డీ కంప్యూటర్ గా మార్చాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.లు 10 లక్షలు ఇవ్వాలన్న వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిం చాలన్నారు.నాయకులు బత్తుల రాఘవేందర్, వెంకటేష్, రాజేష్ ,ప్రవీణ, విజయకుమార్, సమీర్, భాగ్యలక్ష్మి ,చంద్రశేఖర్, స్పందన పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలకు జిల్లా నుండి 11 మంది విద్యార్థులు ఎంపిక

వనపర్తి రూరల్ : హకీంపేట ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలోని క్రీడా పాఠశాలలకు వనపర్తి జిల్లా నుంచి 11 మంది విద్యార్థిని , విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కి సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు నాలుగో తరగతి వారు ఈనెల 4వ తేదీన 5వ తరగతి వారు ఈనెల 5వ తేదీన అకింపేట పాఠశాలలో తరగతుల వారిగా ఉదయం 9 గంటల లోపల తీసి తప్ప అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కౌన్సిలింగ్ కోసం రిపోర్ట్ చేయవలెనని అని తెలిపారు ఎంపికైనటువంటి విద్యార్థులు మానాజీపేటకు చెందిన వి సురేష్ నాయక్ చెందిన ఆర్ విహాన్ గోపాల్పేటకు చెందిన డి సూరజ్ గౌడ్ సోలిపూర్ కు చెందిన కే లావణ్య వనపర్తికి చెందిన ఎం నిఖిలాక్షి అప్పారెడ్డిపల్లికి చెందిన జె సాయి రుత్విక్ శంకరమ్మ పేటకు చెందిన వై మహేష్ ఘనపూర్ కు చెందిన ఎస్ నరేష్ జి వర్షిత్ ఎస్ స్వాతి తెల్ల రాళ్లపల్లి కి చెందిన ఎస్ ఝాన్సీ రాణి ఎంపిక కాబడ్డారని ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ తరపున ప్రత్యేక అభినందనలు ఆయన తెలిపారు

లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ భూ తగాదా కేసు పరిష్కారం

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రం లోని న్యాయస్థానంలో ఏడేళ్ల క్రితం నమోదైన భూతగాదా కేసు లోకాదాలత్ ద్వారా సోమవారం పరిష్కారం అయినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి . సీనియర్ జడ్జి, రజిని తెలిపారు, వనపర్తి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో వనపర్తి పట్టణా నికి చెందిన తల్లీ కూతుళ్ళ మధ్య భూమి భాగ పరిష్కార దావా నంబర్ 2/ 16 నమోదయింది, అప్పటినుంచి కేసు నడుస్తూ ఇరుపక్షాల న్యాయవాదులు క్లైంట్స్ తో చర్చించి రాజీ కుదిరించడంతో ఏడేళ్లుగా కోర్టులో ఉన్న కేసు లోకాదాలత్ ద్వారా రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి రజిని తెలిపారు, కేసు వేసిన వారి తరపున న్యాయవాది శ్రీనివాసచారి, రఘు డిపెండెన్స్ తరపున న్యాయవాదులు మోహన్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, రఘువంశి, రాజు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొని రాజీ కుదిర్చినట్టు తెలిపారు, రాజీమార్గంలోనే కేసులు పరిష్కరించుకోవచ్చని అందుకు జాతీయ లోకాదలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి రజిని కోరారు.

అంజి కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ పెబ్బేరు

మనస్థాపానికి గురై ఉరిపోవేసుకొని చనిపోయిన అంజి కుటుంబ సభ్యులకు పెబ్బేరు పెయింటింగ్ యూనియన్ అసోసియేషన్ తరఫున ఆర్థిక సాయం పెబ్బేరుకు చెందిన పెయింటర్ అంజి మృతి చెందడంతో పెయింట్ షాప్ ఓనర్ ప్రశాంత్2000, పెంట్ షాప్ ఓనర్ సురేష్ 2000, లతో కలిపి పెయింటర్లు కొంత డబ్బులు కలిసి 15000 రూపాయలు అంజి వాళ్ళ అమ్మ చేతికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు శాంతన్న, విజయ్, అధ్యక్షులుశేఖర్, ఉపాధ్యక్షులు మహిమూద్, ప్రధాన కార్యదర్శి నారాయణ, రాజు, రాము, చంటి, రాజు, ఆంజనేయులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గోపాల్ దిన్నె సింగోటం రిజర్వాయర్ మంజూరు చేయించా : జూపల్లి

వీపనగండ్ల : గోపాల్ దిన్నె సింగోటం రిజర్వాయర్ను 2018 ఎలక్షన్ కొల్లాపూర్ లో ఆశీర్వాద బహిరంగ సభలో సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించా నీ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని గోపాల్దిన్నె గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి తిరిగి పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ తన హయాంలోనే కొల్లాపూర్ నియోజక వర్గంలో రైతంగానికి సాగునీరు అందించడం జరిగిందన్నారు ఉమ్మడి మండల రైతులకు సాగునీరు అందడం లేదని అప్పట్లో సీఎం కేసీఆర్ దృష్టికి గోపాల్ దిన్నె సింగోటం రిజర్వాయర్ ను మంజూరు చేయించడం జరిగిందన్నారు గ్రామాలలో సిసి రోడ్లు, బీటీ రోడ్లు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ ను అభివృద్ధి చేశానని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకు సిలిండర్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల మంజూరు జరుగుతుందని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని సూచించారు వ్యవసాయ పనులకు కూలీల జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు ప్రస్తుతం కాలంలో జమ్మూ గడ్డి, మట్టి పేరుకుపోయి రైతులకు సాగునీరు సరిగా అందడం లేదని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు వ్యవసాయ పనులకు వెళుతున్న కూలీలతో కలిసి వారి జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం కూలీలతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, మాజీ పానగల్ సింగిల్ విండో అధ్యక్షులు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, ధనుంజయుడు, కురుమయ్య, వెంకట్ రెడ్డి, గోపి, విష్ణు తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ వనపర్తి : ప్రజావాణి కి ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను సంబంధింత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని ప్రజావాణి హల్లో అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయి. అందులో చాలా వాటికి కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్ లతో మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. ప్రజలు జిల్లా యంత్రాంగం పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలనీ ఆదేశించారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ఆరు ఫిర్యాదులు వచ్చాయని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి తెలిపారు ఫిర్యాదుదారుల సమస్యలను ఆమె స్వయంగా అడిగి తెలుసుకున్నారు ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశించారు ఈ ప్రజావాణి కార్యక్రమానికి రెండు భార్యాభర్తల సంబంధించిన ఫిర్యాదులు రెండు భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు రెండు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు

బీఆర్ఎస్‌లోకి చేరికలు

రేవల్లి : రేవల్లి మండలకేంద్రానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, బీజేపీ పార్టీ యువకులు స్థానిక బీఆర్ఎస్ నేత శివరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి జిల్లా మంత్రి కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు.

అభివృద్ధియే ధ్యేయంగా..

రేవల్లి : రేవల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నేత శివరాం రెడ్డి గారు అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగిపోతున్నారు. మండలానికి చెందిన ప్రతి డిపార్ట్మెంట్ ఆఫీసర్ తో సౌమ్యంగా మృదు మధురంగా మాట్లాడుతూ, తన గ్రామానికి కావలసిన ప్రతి పనిని కూడా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉంటూ పనులు చేస్తున్నారు. రేవల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీలో ఒకరిగా నేతల సంఖ్యలో మచ్చలేని చంద్రుడిగా నిలిచిపోయారన్నారు.

కరాటే పోటీలలో వనపర్తి విద్యార్థుల ప్రతిభ

వనపర్తి రూరల్ : నారాయణపేటలో నిర్వహించిన 16వ జాతీయస్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2 023 పోటీలను డ్రాగన్ శూటోఖాన్ అకాడమీ వారు ఈ పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు వనపర్తి జిల్లాకు చెందిన గ్లోజోరియో కరాటే మరియు కిక్ బాక్సింగ్ అకాడమీకు చెందినటువంటి విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి ఆరు బంగారు పథకాలు రెండు రచిత పథకాలు సాధించారు పథకాలు సాధించినటువంటి విద్యార్థులను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ జె శ్రీనివాసులు సీనియర్ ప్రాత్రికేయులు ఓంకార్ కరాచ మాస్టర్ శేఖర్ శివకృష్ణ యాదవ్ అభినందించారు

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

పెద్దమందడి : చెరువులో చేపలు పట్టేం దుకు పెళ్లి ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని ఓ మత్స్య కారుడు మృతి చెందిన సంఘ టన పెద్దమందడి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన జంగం శ్రీను (42) ఆదివారం రాత్రి పది గంటల సమయంలో చేపల వేటకు వెళ్తున్నట్లు భార్య రేణుకకు చెప్పి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం చెరువు దగ్గర వెతకగా శ్రీను మృత దేహం నీటిలో తేలగా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై హరిప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు

కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు



నవతెలంగాణ -కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన బిసి బందు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కులాలు మతాలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మరోసారి కెసిఆర్ సీఎం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ చైర్మన్ బాలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలాకు అండగా షీ టీమ్



నవ తెలంగాణ అచ్చంపేట

నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటుచేసిన సిటీ మహిళలకు అండగా ఉంటుందని సి టీం ఇన్చార్జి పద్మ అన్నారు షీ టీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిభా పూలే రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు,మహిళ చట్టాల గురించి,షీ టీమ్ ఉపయోగాలు, డయల్ 100, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ లపై,అవగాహన కల్పించారు. విద్యార్థినిలు క్రమశిక్షణ,సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకుసాగాలన్నారు.సమ యాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని పోలీసులు మహిళల పిల్లల భద్రత కోసం నిరంతరం పని చేస్తున్నాయని, మహిళలు ,విద్యార్థినులు ఆపద సమయంలో డయల్100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712657676 ద్వారా పిర్యాదు చేయవచ్చని, ఎలాంటి వేధింపులకి గురైనా అమ్మాయిలు మౌనంగా భరించవద్దని,ధైర్యంగా ముందుకి వచ్చి షీ టీం ని సంప్రదించాలని కోరారు.నేటి కాలంలో బాల బాలికలపై మహిళలాలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని కోరారు.విద్యార్థులు,యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా,అందరికి సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.మిత్రులకు, కుటుంబ సభ్యులకు,సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని తెలియజేశారు.మీరు సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు,డయల్ 100 కి సమాచారం అందిస్తే వీలైనంత వరకు మీ డబ్బులు మీకు వస్తాయి అన్నారు..కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకట్ నాయక్, పాండు, స్కూల్ ప్రిన్సిపాల్ యామిని స్కూల్ సిబ్బంది, విద్యార్థినిలు 300 మంది పాల్గొన్నారు.

అజీలపూర్ లో మాక్ పోలింగ్..

నవ తెలంగాణ - వెల్దండ

మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో ఎఎస్ ఓ గోవర్ధన్ అధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటయ్య మాక్ పోలింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కేశమోని లక్ష్మమ్మ మల్లేష్ ఇతర సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

తృటి లో తప్పిన రోడ్డు ప్రమాదం

నవతెలంగాణ- తాడూర్

తృటి లో తప్పిన రోడ్డు ప్రమాదం ఎస్సై రామ గౌడు కథనం ప్రకారం నాగర్ కర్నూల్ నుంచి కల్వకుర్తికి వెళుతున్న టిప్పర్ కల్వకుర్తి నుంచి నాగర్ కర్నూల్ కి వెళ్తున్న కారుకు టిప్పర్ ఢీకొట్టడంతో కారులో ఉన్న ముగ్గురికి కల్ప గాయాలయ్యాయి కారు బెలూన్స్ తెరుచు కోవడం వలన ప్రాణాపాయం తప్పింద ఎలాంటి ప్రమాదం జరగలేదని ఎస్ఐ తెలిపారు స్వల్ప గాయాలైన ముగ్గురిని నాగర్ కర్నూల్ ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు

జెమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యానికి విఘాతం.



నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ డెస్క్

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ రాష్ట్ర మాజీ నాయకులు కామ్రేడ్ యం లింగారెడ్డి ప్రథమ వర్ధంతి స్థూప ఆవిష్కరణ పురస్కరించుకొని మాడ్రన్ బీఈడీ కళాశాల భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆగ మేఘాల మీద జమిలి ఎన్నికలతో విజయం సాధించవచ్చని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా ఉంటాయని ఆయన విమర్శించారు ప్రజాస్వామ్య బద్ధంగా శాసనసభ పార్లమెంటు ఎన్నికల నిర్వహించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలను మోసం చేస్తూ ఉచిత పథకాల పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త కొత్త పథకాలతో సామాన్య ప్రజలను మభ్యపెట్టి మూడో పర్యాయం కూడా అధికారం చేపట్టాలని దురాకారంతో ఉత్సాహంగా పాదులు కలుపుతున్నాడని ఆయన విమర్శించారు అవసరం ఉన్నప్పుడు అందరు నా వాళ్ళే అనే విధంగా అవసరం తీరినంక నియంతృత్వ పోకడ విధానాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ కొనసాగుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు రాబోయే ఎన్నికల్లో సిపిఐ సిపిఎం కలిసి వచ్చే డెమొక్రటిక్ పార్టీలను కలుపుకొని అనేక చోట్ల పోటీకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు కమ్యూనిస్టు పార్టీలు చట్టసభను ఆశించవు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూనే ఉంటాయని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు ఏది ఏమైనా రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా కమ్యూనిస్టు పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని ఆయన తెలిపారు కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ రాష్ట్ర సమితి సభ్యులు పార్ల వెంకటయ్య కేశవులు గౌడ్ కందాల రామకృష్ణ అజయ్ కుమార్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

వీధి వ్యాపారులకు షెడ్లు నిర్మించాలి



నాగర్ కర్నూల్ డెస్క్ : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌరస్తాలో దాదాపుగా 30 సంవత్సరాల నుంచి రోడ్డును నమ్ముకొని జీవిస్తున్న వీధి వ్యాపారులకు షెడ్లు నిర్మించాలని వీధి వ్యాపారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పొదిల రామయ్య, గాజుల యాదగిరి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ యాదయ్య కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో దాదాపుగా 400 మంది వీధి వ్యాపారులు దాదాపుగా 30 సంవత్సరాలుగా రోడ్డు నమ్ముకుని జీవిస్తున్న వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని వారన్నారు కేవలం 36 షెడ్లు నిర్మించారు ప్రధానంగా అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న వీధి వ్యాపారులకు షెడ్లు లేకపోవడం వల్ల వర్షం వస్తే తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వీధి వ్యాపారులు బంగారయ్య కాజా శంకర్ మల్లేష్ సుజాత శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి మహిళ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళ సంఘం నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు. పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలిగా కర్నాటి నిర్మల, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శ్రావణి, కోశాధికారిగా వనం సరిత, ఉపాధ్యక్షులుగా గుర్రం హైమావతి, గంజి నిర్మల, కార్యద ర్శులుగా కుకుడాల నారాయణమ్మ, క్యామ తిరుపతమ్మ మరియు సభ్యులను, సలహాదారులను ఎన్నుకున్నారు. పద్మశాలి మహిళ సంఘం నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన కర్నాటి నిర్మల మాట్లాడుతూ మహిళ సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని, పద్మశాలి సంఘం , శివాలయ కమిటీ చేసే ఉత్సవ కార్యక్రమాలు దిగ్విజయం కావడానికి తన పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. మహిళ అధ్యక్షురాలుగా తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, కోట కిషోర్, అలయ కమిటి అధ్యక్షులు వనం పర్వతాలు, చిలువేరు ధనరాజ్, మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, పులిజాల సాహితి లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హాయంలో అభివృద్ధి పేరిట దోపిడి

- అభివృద్ధితోనే ప్రగతి సాధ్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని 1, 13, 14వ వార్డులలో ఒక కోటి 44 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారధ్యంలో ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామన్నామని, అచ్చంపేట ప్రజల కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని, నిరంతరం వారి సంక్షేమం కోసమే పని చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ హయంలో అచ్చంపేట ప్రాంతంలో అభివృద్ధి చేయకుండా దోచుకున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వైపునే ఉండాలన్నారు. ముచ్చటగా మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారే హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. అంతకముందు 13వ వార్డు వలపట్లలో డప్పు వాయిద్యాల నడుమ మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఎమ్మెల్యే గారికి బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి శైలజా విష్ణువర్ధన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు అంతటి శివకృష్ణ , నాయకులు అమీనొద్దీన్, శేఖర్, టౌన్ అధ్యక్షులు పులిజాల రమేష్, ఆనంద్, సాంబయ్య, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ డెస్క్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సీతారామారావు తో కలిసి ఆయన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 101 వినతులు స్వీకరించారు. అందులో 78 దరఖాస్తులు ధరణివి కాగా 23 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ధరణిలో వచ్చిన 50 దరఖాస్తులను అప్పటికప్పుడే కలెక్టర్ ఆన్లైన్ ద్వారా పరిష్కరించి సీసీఎల్ఏ ఆమోదానికి పంపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. తహసిల్దార్లు ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు,



ఈడిఎం నరేష్, పిఎస్ ఖాజమైనుద్దీన్, డిటి బాలరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ శ్రీ కె మనోహర్ గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కృష్ణమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెంఎవఎఱ. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి వట్టిపల్లి గ్రామానికి వెళ్లి కృష్ణమ్మ మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి బాధిత కుటుంబాన్ని ఓదార్చి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, ఎంపిటిసి కుమార్, మాజీ సర్పంచ్ బాలగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

పెద్దాపూర్ లో మల్లయ్య స్వామి బోనాలు..



నవతెలంగాణ వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో సోమవారం గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన మల్లయ్య స్వామి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గొల్ల కురుమ మహిళలు పసుపు కుంకుమతో బోనపు కొండలు అలంకరించి ఊరేగింపుగా గ్రామంలోని మల్లయ్య స్వామి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాల సమర్పించారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అలివేలు శ్రీశైలం , మాజీ ఉప సర్పంచ్ నెంట రాజు , మల్లయ్య , ఐలెన్ , రామచంద్రి , సాయిబాబా , పర్వతాలు , మహేష్ , కొండల్ ,శ్రీను యాదవ్ , మల్లేష్ యాదవ్ , యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి ఆవు మృతి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలోని గడ్డి కోపుల యాప చెట్టు నారాయణ అనే రైతు ఆవు భాగి మసయ్య వ్యవసాయ పొలంలో మొక్కజొన్న చేను అడవి పందుల భారీ నుంచి రక్షించుకునేందుకు వైర్లకు కరెంట్ షాక్ పెట్టడంతో మేతకు వెళ్లి ఆవు కరెంటు షాక్ తగిలి మరణించినది బాధితుడు యాప చెట్టు నారాయణ తెలిపారు. ఈ ఆవు విలువ 60000 ఉంటుందని ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు : సీఐటీయూ

నవతెలంగాణ- కల్వకుర్తి

అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ నెల 11వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు హెచ్చ రించారు. అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక సిడిపిఓ వెంకటమ్మకు అంగన్వాడీ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి. లేకుంటే ఈ నెల 11 నుండి సమ్మె చేస్తాం. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ సోమ వారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వా డీలకు కనీస వేతన 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ తాసిల్దార్ శ్రీకాంత్ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగ న్వాడి జిల్లా





నాయకురాలు కే నీరజ, లక్ష్మి, షాహిన్, సపియ, పుష్పలత, జమ్రుద్ బేగం, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : అంగన్వాడి ఉద్యోగుల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మండల తాసిల్దార్ మురళీమోహన్ కు అంగన్వాడి ఉద్యోగులు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఏం విజయ్ గౌడ్, అంగన్వాడి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు జహీర్ బేగం డి చంద్రకళ అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

,కోడేరు : అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూని యన్స్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కోడేరు మండల కేంద్రంలో సెప్టెంబర్11వ తేదీ నుంచి అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు ,అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏం శ్రీనివాస్, కోడేరు మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వి .పద్మ, డి లక్ష్మి, నాగమణి, వరలక్ష్మి, గోవిందమ్మ స్వాతి, సత్యమ్మ , షాహిద్య బేగం పాల్గొన్నారు.

బల్మూరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సెప్టెంబర్ 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని జేఏసీ తరఫున తెలియజేస్తూ సమ్మె నోటీసు అందజేయడం జరిగిందని సిఐటియు నాయకులు తెలిపారు. సోమవారం బలమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మి కి నోటీసు అందజేశారు.

తిమ్మాజిపేట : తమ వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని అంగన్వాడి టీచర్లు హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్లు సోమవారం తాసిల్దార్ జేకే మోహన్ కు వినతి పత్రం అందజేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహసీల్దార్ జె కే మోహన్ అంగన్వాడి టీచర్లకు హామీ ఇచ్చారు.

వర్షానికి తడిసి కూలిన ఇల్లు



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని తుమ్మెన పేట గ్రామంలో వర్షానికి తడిసి ఇల్లు కూలిన సంఘటన జరిగింది. కుటుంబ బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకల చంద్రమ్మ ఇల్లు ఆదివారం రాత్రి కృష్ణ వర్షాలకు కూలిందని తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేని కారణంగా ఎవరికి ఎలాంటి ప్రమాదము జరగలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి ఇంటిని పరిశీలించారు. చంద్రమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

పేదలపై పన్నుల భారాన్ని తగ్గించాలి : సీపీఐ(ఎం)



బిజినేపల్లి : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను అడ్డగోలుగా పెంచుతూ పోతుందన్నారుర. నిరుద్యోగం పెంచుతుందని పేదలకు ఉపాధి కల్పించాల్సిన ఉపాధి హామీ పథకానికి నిధులు కుదించారని పేద ప్రజలకు ఈ పథకాన్ని దూరం చేస్తున్నారని వారు అన్నారు. పెట్రోలు గ్యాస్ వంట గ్యాస్ ధరలు పేదవాళ్లకు అందనంత ఎత్తుకు వెళుతున్నాయని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి హనుమంతు గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ నాయకులు సాయిలు. మల్లేష్ రమేష్ పాల్గొన్నారు.

వంగూరు : దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అధిక ధరలు తగ్గించాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) సింగాయపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి పి. నరసింహ సింగాయపల్లి గ్రామ కమిటీ నాయకులు కడారి భగవంతు, ఎస్. శ్రీను, పెద్ద నరసింహ, చిన్న నరసింహ, రాజు, శేషయ్య, పోమ్యా నాయక్, సూరయ్య శివ, రాజశేఖర్ పాల్గొన్నారు.

తాడూర్ :దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) అని అన్నారు. సోమవారం తాడూరు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం అనంతరం ఎమ్మార్వో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న ,బంగారయ్య చిన్నమ్మ రాములు కృష్ణ చంద్రయ్య చిన్నయ్య ఉన్నారు.

బిఆర్ఎస్ లో చేరికలు

నవతెలంగాణ -తిమ్మాజిపేట

మండల కేంద్రము లోని యువకులు కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ తెలిపారు. సోమవారం మండల నాయకులు ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరిన యువకులకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. నాగర్కర్నూల్ నియోజకవర్గంలో ముఖ్యంగా తిమ్మాజిపేట మండలంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ లో చేరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ నాయకులు స్వామి, లింగం కొత్త వెంకటేష్, కాళ్ల రాజు ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్ దర్గా ప్రసాదాన్ని ఇచ్చిన ముస్లిం సోదరులు.

నవ తెలంగాణ -వంగూరు

హాజరత్ ఖాజా గరీబ్ నవాజ్ అజ్మీర్ షరీఫ్ రాజస్థాన్ దర్గా యొక్క ప్రసాదాన్ని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కు అందించిన కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, మైనార్టీ మండల నాయకులు సయ్యద్ నిజాముద్దీన్,ముస్లిం సోద రులు. ఈ సందర్భంగా ప్రసా దం ఇవ్వడంతో పాటు సన్మా నం నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో మాజీ కార్మిక శాఖ అధ్యక్షుడు పుప్పాల రవీందర్, సయ్యద్ పాల్గొన్నారు.

ఏకంగా ఏటీఎం మెషిన్ నే ఎత్తుకెళ్లిన దొంగలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి.

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇండియన్ 1 ఏటీఎం మిషన్ దానిలో ఉన్న ఆరు లక్షల 31 వేల నగదును శనివారం రాత్రి వర్షం కురవడంతో వీటికి తోడు విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో దొంగలు ఈ చోరీ చేసినట్లు తెలుస్తుంది ఈ సంఘటన నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని కొల్లాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఇండియా వన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ ఏటీఎం మిషన్ ను ఎత్తుకెళ్లారు దొంగలు. ఏకంగా ఎటిఎం మిషన్ పట్టుకుపోవడంతో దానిలో ఉన్న ఆరు లక్షల రూపాయలు చోరీకి గురయ్యాయి. ఆదివారం కావడంతో ఎటిఎం నిర్వాహకుడు స్వామి సాయంత్రంఏటీఎం దగ్గరకు రాగ సెటరు పగిలి ఉండడంతో ఆయన షాపు గురి అయ్యారు. స్వామి ఏటీఎం అధికారులకు తెలిగా ఫింగర్ ప్రిన్స్ అధికారులు వచ్చి ఏటీఎం ను పరిశీలించారు. ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నిర్వాహకులు స్వామి తెలిపారు. అది మేరకు పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం ఉదయం ఏటీఎం జోనల్ మేనేజర్ నందకషోర్ తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. పెద్దకొత్తపల్లి లో 9సంవత్సరాల క్రితం ఇండియా వన్ ఎటిఎం ను ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎటిఎం ను పట్టుకెళ్లారు.శనివారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయాన్ని అనువుగా చేసుకుని దోపిడికి పాల్పడ్డారు. ఆదివారం సాయంత్రం సమయంలో చూసి నిర్వాహకులు తమకు తెలియపరచాలని ఆయన తెలిపారు. ఎటిఎం ఎదురుగా కెమెరా పని చెయ్యక పోవడం, ఎటిఎం రూములో ఉన్న సీసీ కెమెరాల కనెక్షన్లు కత్తిరించి, రాడ్డుతో షట్టరును పైకి లేపి ఏకంగా ఏటిఎం యంత్రాన్ని ఎత్తుకెళ్లిపోయారు. పోలీస్ భద్రత లోపం వల్లనే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామస్థులు చర్చించు కుంటున్నారు. జోనల్ మేనేజర్ పోలీస్ లకు పిర్యాదు చేసారు. సంఘటన స్థలాన్ని సోమవారం డిఎస్పి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దీంతో క్లూస్ టీం మరియు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



నవతెలంగాణ
జోగులాంబ గద్వాల
4
మంగళవారం 05 సెప్టెంబర్ 2023

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గద్వాల్ జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. సోమవారం నూతన ఐ డి ఓ సి సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ధరణి సమస్యలపై, వికలా ంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్ల పై మొత్తం 76 పిర్యాదులు అందాయన్నారు.ధరణికి సంబందించినవి,69 , పెన్షన్ 5 దరకాస్తులు, వివిధ సమస్యలపై 2 వచ్చిన దరకాస్తులను సంబందిత అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరామయ్యేలాచూడాలని అధికారులకు తెలిపారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ చంద్ర కళ, సుబ్రహ్మణ్యం తాసిల్దార్ సుబాష్, ఏ ఓ బద్రప్ప జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సంయుక్త కిసాన్ మోర్చా జోగులాంబ గద్వాల జిల్లా సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, జిల్లా నాయకులు వివి నరసింహ, కాసిం, ఆర్ దాస్, ప్రభుదాస్, ఆశన్న, వెంకట్రాములు నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కనీస మద్దతు ధరల చట్టం చేయాలని రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలని తదితర హామీలను అమలు చేసే వరకు రైతాంగ ఉద్యమాలను ఉధృతం చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు రైతులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. జోగులాంబ గద్వాల జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సత్య రెడ్డి, జీకే ఈదన్న, కర్రెన్న రేపల్లె దేవదాస్ ఆశన్న లను జిల్లా కన్వీనర్లుగా ఎన్నుకోవడం జరిగింది.

నవ తెలంగాణ వార్తకు స్పందన



నవతెలంగాణ గట్టు

మండల పరిధిలోని మాచర్ల గ్రామంలోని గత వారం రోజుల నుంచి డెంగు మలేరియా టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్న ప్రజలు సుమారు 30 మంది పైగా జ్వరాలతో ఐజా రాయచూర్ కర్నూల్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు రోజురోజుకి జ్వరాలు రావడంతో ఈ విషయాన్ని నవతెలంగాణ పత్రిక లోని ఆదివారం ప్రచారం కావడంతో విషయం తెలుసుకున్న ప్రభుత్వ వైద్య అధికారులు మాచర్ల గ్రామానికి సోమవారము నాడు గ్రామాన్ని డాక్టర్ హరీష్ తోపాటు సిబ్బంది కూడా సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని దోమల బెడత ఎక్కువగా ఉందన్న ఇలాంటి వ్యాధులు వస్తున్నాయని తెలియజేశారు కనుక గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఇటువంటి జ్వరాలు గానీ జబ్బులు గాని వ్యాధులు రావని తెలియజేశారు అదేవిధంగా ప్రతి ఇంటి ముందర కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు ఆయనతో తో పాటు గ్రామ సర్పంచ్ పీజీ సిద్ది రామప్ప ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆశాల పిహెచ్సి ల ముందు ధర్నా

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని కోరుతు ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పీపీ యూనిట్ ముందు ,జిల్లావ్యాప్తంగా అన్ని పిహెచ్సిల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కు ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన



నవ తెలంగాణ- ఊట్కూర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎంటీఎస్ సాధన కోసం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఎంఆర్ సి ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ . రెగ్యులరైజేషన్ .ఎం టి ఎస్ సాధన . ఉద్యోగ భద్రత .ప్రమాద బీమా .మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.మహిళా ఉద్యోగులకు ప్రసూతి 180 రోజుల సెలవులు ప్రకటించాలన్నారు ఈ కార్యక్రమంలో సరస్వతి హస్మతుల్లా మహేష్ రాధాదేవి పాల్గొన్నారు

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, పర్మినెంట్ చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని **ఏఐటీయూసీ** జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు అన్నారు, బేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేసి న్యాయం చేయండని డిమాండ్ చేశారు. ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం లోని రాజీవ్ మార్గ్ లో నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి,నేటికీ దశబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగుని కూడా పెర్మనెంట్ చేయలేదని అన్నారు,రాష్ట్రంలో సుమారుగా 16,000 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలు నుండి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షలు కల్పించాలని,దురదుష్టవత్తు మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న,కాశీం, ఆశన్న, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా నాయకులు హనుమంతు, నరసింహులు, హరిప్రసాద్, పరుశరామ్, రాజకుమార్, సోని సుందర్ రాజ్, గోపాల్, నారాయణ, సిరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి: కలెక్టర్

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ధరఖాస్తులను కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటు,తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.



ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పోషణ మాసం సందర్భంగా ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో పోషకాహారము అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా నూతన సమీకృత కార్యాలయ సమావేశ ము హాలు లో పోషణ మాసం పై అధికారులతో ప్రతిజ్ఞా నిర్వహించారు.ఇంటింటా పోషణ సంబరాలు , పోషణకు ఐదు సూత్రాలు , పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పోషణ మాసం సందర్భంగా నేను ప్రతి ఇంటికి సరైన పోషణ, పోషకాహారము, త్రాగు నీరు, పరిసుభ్రత ల పై సమాచారం ఇస్తానని, ప్రతి ఇళ్ళు, బడి, పల్లె, పట్టణం సరైన పోషణ నినాదాలతో మారు మ్రోగేలా చేస్తానని, జన చైత్యన్యం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ప్రతిజ్ఞా చెయించారు. ప్రతి తల్లి కి బిడ్డకు సరైన పోషణ ఆరోగ్యమ ఉండాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎంలు అంగన్వాడీ ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి కాన్పులు అయ్యేవరకు పర్యవేక్షణ సాగిస్తూ పౌష్టికాహారం అందజేయాలన్నారు. రక్తహీనతను నివారించడానికి ఇనుము అధికంగా ఉండే ఆహారాన్ని అంటే పప్పులు, ఆకుపచ్చ పాలకూర, పండ్లు, పాలు, పెరుగు, పన్నీర్ మరియు మాంసాహారులైతే గుడ్లు, మాంసం మరియు చేపలు తినాలని, నిమ్మకాయ, ఉసిరికాయ, జామకాయ మరియు ఇతర పుల్లటి పదార్థాలను తీసుకోవటం వల్ల శరీరంలోకి ఇనుము బాగా వస్తుందని, విరోచనాలను నివారించడానికి వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటిలో పరిశుభ్రత,ఆహారంలో పరిశుభ్రత పాటించాలని, , సురక్షితమైన తాగునీరు తీసుకోవాలన్నారు. కౌమారదశలో ఉన్న బాలికలు మరియు మహిళలు ఋతుక్రమము సమయము వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం పోషణ మాసంనకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. అది కారులందరి చేత పోషణ మాసం నకు సంబందించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు అపుర్వే చౌహాన్, చీర్ల శ్రీనివాస్, శిశు సంక్షేమ అధికారిని ముసాయిదా బేగం, ఆర్ డి ఓ చంద్రకళ జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



నిర్భయంగా ఫిర్యాదు చేయండి : ఎస్పి కే. సృజన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



మహిళలు మౌనం వీడండి, నిర్భయంగా తమ పై జరిగే వేదింపులను పోలీస్ షీ టీమ్స్ కు తెలియజేయాలని ఎస్పీ కె. సృజన కోరారు.గద్వాల్ డి . ఎస్పీ పి.వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో నడిచే షీ టీమ్స్ పనితీరును గత నెలకు సంభందించిన వివరాలనూ ఒక ప్రకటన ద్వారా జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.గత నెల రోజులకు సంబందించి 06 ఫిర్యాదులు అందగా అదుపులోకి తీసుకున్న ముగురు ఆకతాయిలకు జోగుళాంబ గద్వాల్ షీ టీమ్స్, మరియు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఎక్కడైనా, ఎప్పుడైనా అమ్మాయిలు, మహిళలను వేధించే ఆకతాయిలకు జోగుళాంబ గద్వాల్ షీ టీమ్స్ పోలీసులు వారికి కళ్లెం వేస్తున్నారు అని తెలిపారు.జిల్లా లో బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, పాఠశాలలు, కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారు. మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నారు. తొలిసారి చేసిన తప్పిదానికి చిక్కిన పోకిరీలకైతే తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారు. తప్పు పునరావృతమైతే కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలిస్తున్నారు. గద్వాల్ ఉమెన్ సేఫ్టీ వింగ్, షి టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. జోగుళాంబ గద్వాల్ పరిదిలో మహిళలను , యువతులను వేదింపులకు గురిచేస్తున్న ముగ్గురిని (మేజర్స్-3,) షీ టీమ్స్ వారు పట్టుకున్నారు. వారికి గద్వాల్ నందు కుటుంబ సభ్యుల సమక్ష్యం లో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. గత నెల ఆగస్టు లో అందిన 06 ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశా మన్నారు. అందిన పిర్యాదులలో ఫోన్ల ద్వారా వేదించినవి -4 , నెరుగా వేదించినవి 2, వాటిలో క్రిమినల్ కేసులు -2, పెట్టి కేసులు -2, కౌన్సెల్లింగ్ - 2 కేసులు నమోదు చేశామన్నారు.

షీ టీమ్స్ గద్వాల్ పట్టణం లోని బాలికల పాఠశాల, జూనియర్ కలశాల మొదలగు ఏరియాలో నిర్వహించి రోడ్డు మీద వెలుతున్న మహిళను, ఆడపిల్లలను వేదిస్తున్న ,ఇబ్బందులకు గురిచెస్తున్న ముగురుని పోకిరిలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ చేయడం జరిగింది.అలాగే జిల్లాలో 63 ప్రదేశాలలో హాట్స్పాట్ లను గుర్తించి షి టీమ్స్ బృందాలు ఆ ఏరియాలలో తిరగడం జరుగుతోంది. కళాశాలలు , పాఠశాలలు , బస్ స్టాండ్ లు, రైల్వే స్టేషన్ ప్రదేశాలలో 22 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లా డుతూ ఆ డ వా రి కి ఎదురయ్యే భౌతిక పరమైన దాడులు, లైంగిక వేదింపులు, ప్రయాణ సమయాల్లో వేదింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు జోగుళాంబ గద్వాల్ పోలీసులు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పురుషులు, సాటి ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవస రాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే నెం 87126703121ి నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

సమస్యల ఒడిలో సర్వసభ సమావేశం

నవతెలంగాణ -ఉండవల్లి

సమస్యల వడిలో మండల సర్వసభ సమావేశం ఎంపీపీ బిస మా అధ్యక్షతన సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అబ్రహం హాజరయ్యారు. సోమవారం పరిషత్ కార్యాలయంలో సమస్యలపై ఎంపిటిసిలు అధికారులను నిలదీసి అడిగారు. మండల కేంద్రంలో కరెంటు సమస్య తీవ్రంగా ఉన్నదని ఎన్నిసార్లు ఫోన్ చేసినా అధికారులు స్పందించడం లేదని సర్పంచు రేఖ గౌడ్ సర్వసభ సమావేశంలో ఆరోపించారు. కరెంటు లైన్ మాన్ నిర్లక్ష్యంగా ఉన్నాడని ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని వెంటనే ఆయన మార్పు చేయాలని డిమాండ్ చేశారు. కంచుపాడు చిన్నందాల్పాడు ఇటుకలపాడు గ్రామాల్లో కరెంటు సమస్య తీవ్రంగా ఉన్నట్లు అది తెలిపారు. మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా రావడం లేదని తక్కువ వస్తున్నట్లు ఎంపీపీ బీసమ్మ చెప్పారు. అధికారుల స్పందించి మిషన్ భగీరథ నీళ పూర్తిస్థాయిలో వదలాలని వారు కోరారు. రుణమాఫీ డబ్బులు జమ కావడం లేదని కొందరు మాత్రమే జమవుతున్నాయని పూర్తిస్థాయిలో రుణమాఫీ పొందే రైతుల అర్హుల లిస్టు కావాలని గౌరవ ఎంపిటిసిలు వ్యవసాయ అధికారి సురేఖను కోరారు. పూర్తిస్థాయి రైతుల లిస్టు తమ దగ్గర లేదని బ్యాంకు అధికారులకే సంబంధం ఉంటుందని తెలిపారు. తుఫాన్ ప్రభావం వల్ల వర్షం పడుతున్నందున పంటలు పచ్చగా మారాయని పంటల నమోదు ఆన్లైన్ ద్వారా



చేసుకోవాలని రైతులకు సూచించారు. వైకుంఠధామ స్మశానవాటికల్లో కరెంటు సమస్య ఉన్నందువలన పైప్లైన్ పనులు జరగడం లేదని మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేయడానికి కరెంటు అవసరం అని మిషన్ భగీరథ ఏఈ రాఘవేంద్ర తెలిపారు గౌరవ ఎంపిటిసిలు మండల సమస్యలపై అధికారులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఎమ్మెల్యే స్పందించి కరెంటు లైన్ మెన్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో ఫోన్ల ద్వారా మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన హామీ మేరకు మున్సిపాలిటీకి 25 కోట్లు గ్రామపంచాయతీలకు 10 లక్షలు మండలానికి 15 లక్షలు అభివృద్ధి కోసం స్పెషల్ నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని గౌరవ సర్పంచులు ఎంపీటీసీలు వినియోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దేవన్న ఎంపీడీవో అంజిరెడ్డి డిప్యూటీ తాసిల్దార్ జయమ్మ ఆయా మండల శాఖ అధికారులు స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలి : సిఐటియూ



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్న భోజనం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి జోషి హాజరై ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతు 10 నెలలుగా మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లులు రాక అప్పులు చేసి వడ్డీకి రూపాలు తెచ్చి ఎన్నో కష్టాలకు ఓర్చి బడి పిల్లలకు భోజనం వడ్డిస్తూ ఉన్నారని అన్నారు. కానీ ప్రభుత్వము బిల్లులు మాత్రం మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.10 నెలలు బిల్లులు రాక ఇక వంటలు వండలేమని కార్మికులు అంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం ఇలాంటి పరిస్థితి దాపురించి ఉన్నదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో బిల్లులు పెంచుతామని ప్రకటించిన, ఇదివరకు అతిగతి లేదని అన్నారు. మేను చార్జీలు గతంలో ఉన్న విధంగానే ఉన్నవి. ఇవాళ నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగినాయి, ఈ పెరిగిన ధరలకు అనుగుణంగా మేను చార్జీలు కూడా పెంచాలని అన్నారు. లేకుంటే సీఐటీయూ అద్వర్యం లో పోరాటం తీవ్రంచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వీరప్ప, కృష్ణయ్య, సాను లక్ష్మి, పద్మమ్మ, లాల్ బి, విజయలక్ష్మి, కాశమ్మ, మైబుబి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : గత 10నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డీఈఓ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా నాయకులు రవి ముదిరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ హాజరై మాట్లాడుతు 2022 మార్చి 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2000 వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి16 నెలలు గడుస్తున్న ఇదివరకు పెంచిన వేతనాలు చెల్లించలేదని అన్నారు. పెండింగ్ బిల్లులు రానందున మధ్యాహ్న భోజన కార్మికులు రూపాలు వడ్డీకి తీసుకుని వచ్చి బడి పిల్లలకు మధ్యాహ్నము భోజనాలు వడ్డిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వము పునరాలోచించి మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. బిల్లులు రానందున అప్పులు చేసి తెచ్చిన రూపాయలకు వడ్డీలు పెరిగిపోతున్నాయని, కొత్త అప్పులు పుట్టడం లేదని,



ప్రభుత్వం బిల్లు చెలించడంలో నిర్లక్ష్యము చేయకూడదని అన్నారు. అప్పులతో మధ్యాహ్న భోజన కార్మికులు సతమతమవుతుంటే విద్యార్థులకు రాగి జావా,మిక్స్‌వెజిటేబుల్ బిర్యాని, మిక్స్ విజిటేబుల్ కర్రీ అంటూ ప్రభుత్వం కొత్త మెను జారిచేసి కార్మికుల నడ్డి విరుస్తున్నాధని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నారాయణపేట మండలం ఉపాధ్యక్షులు సత్యమ్మ, సహాయ కార్యదర్శి సుశీలమ్మ,,కోశాధికారి జి. వెంకటేష్,సాయమ్మ ,రజితా బేగం తదితరులు పాల్గొన్నారు.

మగనూర్: మధ్యాహ్న బోజన కార్మికుల అప్పుల వడ్డీలు పెరిగిపోతున్నాయి బిల్లు మాత్రం రావడం లేదు. మాగనూర్ మండల కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజనం కార్మికుల ధర్నా గత 10నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాకపోవడంతో అప్పుల వడ్డీలు పెరిగిపోతున్నాయని కొత్త అప్పులు పుట్టడం లేదని ప్రభుత్వం బిల్లు చెలించడంలో నిర్లక్ష్యమును నిరసిస్తూ సోమవారము రోజు మాగనూర్ మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కో కన్వీనర్ పుంజునూర్ ఆంజనేయులు మాట్లాడారు. 2022 మార్చి 15న అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వారు పెంచుతున్నట్లు ప్రకటించిన 2000 వేతనం నేటికీ 16 నెలలు గడుస్తున్నప్పటికీ పైసా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా అప్పులతో మధ్యాహ్న భోజన కార్మిక వంట వండి విద్యార్థులకు వడ్డిస్తుండగా రాగి జావా,మిక్స్ వెజిటేబుల్ బిర్యాని, మిక్స్ వెజిటేబుల్ కర్రీ అంటూ ప్రభుత్వం కొత్త మెను జారిచేసి కార్మికుల నడ్డి విరుస్తున్నాధని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు కోడి గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం ఇంచార్జి ఎమ్మార్వో అమీర్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షులు గంగమ్మ, శంకరమ్మ ,సారా ,ఉమా, మైమోదా, నర్మదా ,అనంతమ్మ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- గట్టు

మండలంలోని రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వాన గాలులతో వర్షాల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు, వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా చెట్ల కింద గాని నిలవద్దని,విద్యుత్ స్తంభాలు గాని విద్యుత్తు వైర్లు గాని తడిచేతులతో తాగవద్దని, ఆయన అన్నారు. లేనియెడల అత్యవసరమైతే ఇంట్లో నుంచి బయటికి రండి, గ్రామాలలో వర్షాల దృష్ట్యా వాగులు పొంగిపొర్లి, చెరువులు, కుంటలు నిండుకుండలా ఉన్నాయని ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు, యువత ఎవ్వరు చెరువుల వైపు వెళ్లొద్దని అన్నారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలి పోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు

నేడు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం

నారాయణపేట టౌన్ : మంగళవారం నిర్వహిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఉదయము 10: 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగంలో విశేష సేవలు అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో అహర్నిశలు కృషి చేసిన నారాయణపేట జిల్లా ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు బహూకరిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు విచ్చేసి జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట టౌన్ : జిల్లాలో మూఢ నమ్మకాల ఫలితంగా ఒంటరి మహిళల లైన వారి పిల్లలను గురుకుల పాఠశాలల్లో చేర్పడానికి స్త్రీ శిశు సంక్షమశాఖ అధికారులకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇచ్చిన ఆదేశాలను అనుసరించి 97 మంది విద్యార్థులను కరీంనగర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో చేర్పించడానికి చర్యలు తీసుకున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ అన్నారు. సోమవారం 44 మంది పిల్లలను గురుకులాల్లో చేర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ పిల్లలతో మాట్లాడుతు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థులు అభివృద్ధి లోకి రావాలని కోరారు. పాఠశాల లో చేరిన కొత్తలో ఇల్లు, అమ్మా , ఫ్రెండ్స్ గుర్తుకు వచ్చి వెనక్కి వెళ్లిపోవాలని అనిపిస్తుంది, కానీ కొన్ని రోజులు అయితే పాఠశాల అలవాటు అయిపోతుంది, కొన్ని రోజులకు అలవాటు అవుతుందని కొత్తగా మిత్రుల పరిచయాలు ఏర్పడతాయని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మొదటి ర్యాంక్ కోసం పోటీ పడాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ప్రిన్సిపాల్ దేవసేన, డి.పి.ఆర్.ఓ.రషీద్,డిసిపిఒ తిరుపతయ్య,లీగల్ ఆఫీసర్ కవిత, స్టూడెంట్ కౌన్సిలర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజి మార్గమే - రాజా మార్గము : ఎస్పీ

నారాయణపేట టౌన్ : వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి, ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అవి ఇప్పుడే సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9 సెప్టెంబర్ 2023 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్"ఉంటుందని కక్షీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా మూసి వేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ తెలిపారు. కేసును బట్టి 50 రూపాయల నుండి 1000 రూపాయల వరకు జరిమానా చెల్లించి తమపై ఉన్న కేసులను మాఫీ చేసుకునేందుకు ఇది మంచి అవకాశమని తెలియజేసారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

4నుండి జిల్లాలో నిషేధాజ్ఞలు : ఎస్పి కే. సృజన

జోగులాంబ గద్వాల : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సోమవారం నుండి అక్టోబర్ 4 వరకు జోగుళాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీ చేసినట్లు ఎస్పీ కె. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. 1861పోలీస్ చట్టం రూల్ 30 లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో డి. ఎస్పీ లేదా ఎస్పీ స్థాయి అధికారి నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు , ర్యాలీలు నిర్వహించకూడదని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.అలాగే ఆయుధాలు , పేలుడు సామాగ్రి ,కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషేధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలు గా ఏర్పడటం వంటివి నిషేధం అని తెలిపారు. లౌడ్ స్పీకర్లు,డీజే ల ద్వారా సందేశాలు ఇవ్వడం, మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్ల ను వినియోగించడం నిషిద్ధమని ఎస్పీ గారు వెల్లడించారు. ఎవరైనా పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని ఎస్పీ వెల్లడించారు. మంగళవారం నుండి అక్టోబర్ 4 సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్పీ వెల్లడించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నారాయణపేట
మంగళవారం 05 సెప్టెంబర్ 2023

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -కోడేరు

మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామానికి చెందిన ఇంజమూరి రమేష్ యాదవ్ గేదె పొలంలో మేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎన్వి ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నక్క వేణుగోపాల్ యాదవ్ 10000/రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

విద్యతో పేదరికాన్ని జయించాలి

మదనాపురం : విద్యార్థులందరూ కష్టపడి చదివి పేదరికాన్ని జయించాలని ఎంపిటిసి శరత్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామంలో విద్యార్థులకు, వికలాంగులకు శరత్ రెడ్డి స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఉచిత బస్ పాసులను సోమవారం నాడు అందజేశారు. నిరుపేద కుటుంబంలో ఉన్న పేద విద్యార్థులకు బస్ పాసులను అందించడం తోడ్పాటుగా భావిస్తూ... పిల్లల చదువులపై తల్లితండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఘునాథరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది,ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.



కేస్లితాండ విద్యార్థి ఎంబీబీఎస్ సీటు

నవ తెలంగాణ వెల్దండ



నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం కేస్లి తండాకు చెందిన మేఘావత్ కౌసల్య , లక్ష్మణ్ నాయక్ దంపతుల కుమారుడు మేఘావత్ చంద్రవంశీ ఇటీవల నీట్ పరీక్షలు రాసి ఆల్ ఇండియా లెవల్ లో మంచి ర్యాంకు సంపాదించి సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. చంద్రవంశీ తండ్రి లక్ష్మణ్ నాయక్ నాగర్ కర్నూల్ జిల్లా లో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. సీటు సాధించిన చంద్రవంశీ ని కేశ్లితాండ ప్రజలు, తల్లి దండ్రులు అభినందించారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నీట మునిగిన పంట చేను



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వీరరాఘవపురం, తూం పల్లి గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన దాదాపు 100 ఎకరాలలో వరి చేను నీటిలో మునిగినది కావున సంబంధిత అధికారులు ఇట్టి ప్రదేశాన్ని పరిశీలించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఇటి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శారద నరేష్, రైతులు కే నరేష్ ,పీ కొండన్న, పి అశోక్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని సోమవారం పలు గ్రామాల పాఠశాలలో గురు పుజోత్సవం సందర్భంగా డిసిసి అధ్యక్షులు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ సి, వంశీకృష్ణ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్,ఇంచార్జి శేఖర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ సింగ్,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంఘీప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్‌కు జూపల్లి కృష్ణారావు హాజరు

పెద్దకొత్తపల్లి : హైదరాబాదులోని మీర్ పేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన రిసెప్షన్ కు దేవుల్ తిరుమలపురం గ్రామ సర్పంచ్ వి. సత్యం ఆహ్వానం మేరకు ఆదివారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ నూతన వధూవరునైన వి. పవన్ కళ్యాణ్-, చందన రిసెప్షన్ కి హాజరైన నూతన వధూవరులను దీవించారు. వీరితోపాటు గంట్రావు పల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, పెద్దకొత్తపల్లి సింగల్ విండో మాజీ చైర్మన్ దేవరపాగా బాలస్వామి , వెన్న చర్ల గ్రామ ఎంపిటిసి దేవరపాగ రవికుమార్, యువ నాయకులు వి బాల్ లింగాచారి తదితరులు ఉన్నారు

రెక్క ఆడితే కానీ డొక్కాడదు !!

- ఆధునిక యంత్రాలతో పనిముట్లు.!!
- మహిళలకు శ్రమ తగ్గించేందుకు ప్రత్యేక యంత్రం !!

నవతెలంగాణ- నాగర్ కర్నూల్ డెస్క్

వ్యవసాయ పనిముట్లను తయారు చేసేందుకు వాటిని పదును పెట్టేందుకు ప్రత్యేకంగా కార్మికులు పనిచేస్తూ ఉంటారు. వీరిని బైట్ కమ్మరులు గా పిలుస్తారు. గొడ్డలి, గుణపాలు, కొడవళ్ళు, కత్తులు ఇతర పదునైన ఆయుధాలను తయారు చేసేందుకు వీరు కృషి చేస్తూ ఉంటారు. వీరి జీవన విధానం తరతరాలుగా ఇదేవిధంగా కొనసాగుతూ వస్తుంది. భార్యాభర్తలిద్దరూ ఈ వృత్తిలో నిమగ్నమై ఉంటారు. భర్త కొలిమిలో మండినటువంటి ఇనుప వస్తువులను ఒక ఇనుప పీఠంపై పెట్టి ఉంచగా భార్య బరువైన సుత్తితో వీటిపై కొట్టుతూ వాటిని పదులు చేసేందుకు సహకరిస్తూ ఉంటుంది. నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని బైట్ కమ్మరి కార్మికుడు రమేష్ యంత్రాన్ని తీసుకొచ్చారు. హైదరాబాద్ లో రెండు లక్షల రూపాయల విలువచేసే ఈ యంత్రంను కొనుగోలు చేశారు. ఇది పూర్తిగా విద్యుత్ పై ఆధారపడి ఉంటుంది. ఆయుధాలను పదును చేసేందుకు పనిముట్లను సిద్ధం చేసేందుకు వేడి చేసిన ఇనుప రాడ్లను బలంగా కొట్టవలసి ఉంటుంది. మనుషుల చేత కొట్టడం వలన పని ఆలస్యమవడం దీనికి తోడు మనుషులు అనారోగ్య పాలు కావడం, వెన్ను నొప్పి, చెయ్యి నొప్పి ఇతర రకాల కండరాల నొప్పులు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలు రావడంతో ఈ యంత్రాన్ని వినియోగిస్తున్నారు. వేడి చేసిన ఇనుప వస్తువును ఈ యంత్రంలో ఉంచినట్లయితే వాటిలో ఉండే భారీ ఇనుము వస్తువుతో ఒక ఆకారం వచ్చేలా బాధడం జరుగుతుంది.

గీత బైట్ కమ్మరులు

మహిళలకు శ్రమ తగ్గించేందుకు ప్రత్యేక యంత్రం దీనివలన చాలావరకు సమయం ఆదావుతుందని శ్రమ తక్కువవుతుందని వినియోగదారులు తెలుపు తున్నారు. తమకు ఆర్థికంగా సహాయం అందిస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఇలాంటి జీవనోపాధి ఉన్న వారిని అత్యాధునిక యంత్రాలు వినియోగించేలా ప్రోత్సహించాలని కోరుతున్నారు.

మనస్థాపానికి గురై వ్యక్తి మృతి

రేవల్లి : రేవల్లి మండల కేంద్రంలో శ్రీమోద్రం భాస్కర్ (39) తండ్రి పేరు సైదులు, తల్లి పేరు పాపమ్మ. వృత్తి వ్యవసాయం. ఇతనికి జనంపెల్లి విలేజ్ కోడేరు మండల్ చెందిన లావణ్య తో (20) సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది . అంతా బాగానే ఉంది అనుకునే సమయంలో తన భార్య లావణ్య అకస్మాత్తుగా ఐదు సంవత్సరాల క్రితం మరణించింది. అతని ఒక కొడుకు ఉన్నాడు. భార్య చనిపోయినప్పుడు అతను కొడుకు యొక్క వయస్సు 8 సంవత్సరాలు. అన్యోన్యంగా ఉన్న కాపురం కాబట్టి తన భార్య చనిపోవడం జీర్ణించుకోలేక తను కొద్ది రోజుల్లోనే తాగుడుకు అలవాటు పడి కొడుకుని చూసుకోలేక పోవడం వల్ల తన మేనమామ వచ్చి తన అల్లుడిని తీసుకొని జనంపల్లి గ్రామంలో ఉంచుకోవడం జరిగింది. స్థానికుల కథనం ప్రకారంగా అకస్మాత్తుగా భార్య చనిపోవడం మరియు అల్లారు ముద్దుగా పెంచుకున్నటువంటి కొడుకు తన దగ్గర లేకపోవడం వల్ల మరింత మద్యానికి అలవాటు పడి చేతిలో పైసలు లేకున్నా అప్పు చేసి తాగడం నేర్చుకున్నాడు. ఇదేమని వారించిన తల్లిదండ్రులను కూడా లెక్కచేయకుండా ఒక తాగుబోతుల తయారై చివరికి భార్యనే తలుచుకుంటూ నిన్న రాత్రి ఉరిపోసుకొని చనిపోవడం జరిగింది. రోజు లాగానే తన తల్లి ఉదయం తలుపు తెరిచి చూడగా చనిపోయి ఉన్న కొడుకును చూసి గుండెలవిసేలా రోదిస్తూ చుట్టుపక్కల వారికి పిలిచింది. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసు వారికి విషయాన్ని చేరవేయడంతో ఎస్ఐ శివ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని వనపర్తి పోస్టార్టంకి పంపించడం జరిగింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తమని తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల అభివృద్ధి

- టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్
- పాలమూరులో తిరగబడుదాం తరిమికొడుదాం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలు అభివృద్ధిలో ముందుకు సాగుతాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు అన్నారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తిరగబడుదాం-తరిమికొడుదాం కార్యక్రమం నిర్వహించారు. మోటార్ లైన్ లో నాయకులు పాదయాత్ర చేపట్టి దుకాణాల్లో ప్రజలను కలిసి కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని విస్మరించాయని ఆరోపించారు. ఈ ప్రభుత్వాలపై ప్రజలే తిరగబడతారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు మేలు. జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎన్పీ వెంకటేశ్, జిల్లా కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, మధుసూదన్ రెడ్డి, సాయిబాబా, లక్ష్మణ్ యాదవ్, ఫయాజ్, అజ్మత్ అలీ, రమేశ్, అవెజ్, ఫహీం, శ్రీ రామ్, చంద్రశేఖర్, నాగరాజు, సల్మాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి

- సమగ్ర శిక్ష జిల్లా జేపీసీ అధ్యక్షుడు పదరా రమేష్ రెడ్డి

నవ తెలంగాణ - నాగర్ కర్నూల్ డెస్క్



ంగళవారం నుండి రిలే దీక్షలు చేపట్టనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా సమగ్ర శిక్షా' ఉద్యోగుల జేపీసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ గోవిందరాజులు కు ఉద్యోగస్తుల సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పదరా రమేష్ రెడ్డి మాట్లాడుతూ.....విద్యాశాఖలో పని చేయుచున్న 'సమగ్ర శిక్షా ఉద్యోగుల జేపీసీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ ఆవరణలో తేదీ 05.09.2023 నుండి రిలే దీక్షలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గత 16 సంవత్సరాలుగా విద్యాశాఖ విభాగమైన 'సమగ్ర శిక్షలోని వివిధ విభాగాల్లో కాంటాక్ట్ విధానంలో చాలిచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు.తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయని తెలంగాణా ఉద్యమంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ చురుకుగ్గా పాల్గొని తెలంగాణ సాధించుకుంటే మా జీవితాల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరం అన్నారు.ఉద్యమ కాలంలో పలు సభల్లో గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ,, కాంట్రాక్టు ఉద్యోగులు అనే పదం లేకుండా చేస్తానని, కాంట్రాక్టు ఉద్యోగుల అందరినీ క్రమబద్ధీకరిస్తామని హామీలిచ్చి ఇంకా అమలు చేయకపోవడం చాలా బాధాకరం అని ఆయన వాపోయారు.ప్రత్యేక తెలంగాణ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు మాత్రం 2019 నుండి ఎం టి ఎస్ (మినిమం టైం స్కేల్) పొందుతున్నా తెలంగాణ వస్తే మా కాంట్రాక్టు ఉద్యోగుల బతుకులు బంగారు మయం అవుతాయని ఆశపడ్డ మాకు మాత్రం ఆశలు బంగమయ్యాయన్నా రు. చాలిచాలని వేతనాలతో, రోజూ రోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో సతమతమవుతూ కుటుంబ పోషణ కష్టమై అప్పుల భారంతో సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నామని ఆయన అన్నారు.గౌరవ సుప్రీం కోర్టు "సమాన పనికి సమాన వేతనం" అమలు చేయాలని తీర్పు ఇచ్చినప్పటికి దానిని అమలు చేయకపోవడం విచారకరం అన్నారు. మరియు 2018 లో పి ఆర్ సి కమిటీ కాంట్రాక్ట్ ఉద్యోగికి కనీస వేతన ప్రతిపాదించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నివేదికలను అమలు చేయకపోవడం కాంట్రాక్ట్ ఉంగుల పాలిట శాపంగా మారిందని అన్నారు.ఇటీవల ఒడిశా, హర్యానా, ఢిల్లీ తదితర రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులను కమిబద్ధీకరించి వారి జీవితాల్లో వెలుగునింపారు, అదేవిధంగా ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షలో పనిచేస్తున్న రాష్ట్రాల్లో సమగ్రశిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారి జీవితాల్లో వెలుగులు నింపేలా తెలంగాణా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అప్పటి వరకు వెంటనే ఎం టి ఎస్ (మినిమం టైం స్కేల్) ను 2019 నుండి వర్తింతప చేసి దాదాపు 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా సమగ్ర శిక్షా జేపీసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమగ్ర శిక్ష ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

మాకు కరెంటు 24 గంటలు ఇవ్వండి సారూ..



నవతెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో కూతవేటు దూరంలో వడ్డే గేరి ప్రాంతం ఉన్నది. రేవల్లి మండల కేంద్రంలో 24 గంటలు కరెంటు సప్లై ఇవ్వడానికి అనవుగా లెవెన్ కె.వి ఫీడర్ ఉన్నది. వడ్డగేరి ప్రాంతానికి మాత్రం ఇప్పటివరకు 24 గంటల కరెంటు ఇవ్వడానికి లెవెన్ కె.వి ఫీడర్ లేదు. చెప్పుకోవడానికి మాత్రం రేవల్లి గ్రామము మరియు మండలము. ఇప్పటికైనా మా వడ్డే గేరికి 24 గంటల కరెంటు సప్లై ఇవ్వవలసిందిగా విద్యుత్ అధికా రులను వడ్డె గేరి స్థానికులైన శివ మరియు గణేష్ తదితరులు కోరారు. దీనికి సంబంధించి వడ్డే గేరికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయమని రేవల్లి సర్పంచ్ ఏఈ శ్రీశైలం కు చెప్పారు.

కరెంటు సప్లై వచ్చే విధంగా కృషి చేస్తాం
విద్యుత్ ఏఈ శ్రీశైలం వివరణ

రెండు రోజుల క్రితమే రేవల్లి గ్రామ సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి వడ్డే గేరికి 24 గంటల కరెంటు విద్యుత్ సరఫరా చేయమని కోరారు. అదేవిధంగా శివ మరియు గణేష్ తదితరులు 20 మంది దాకా సబ్‌స్టేషన్ వద్దకు చేరుకొని తమ యొక్క పరిస్థితిని వివరించి 24 గంటల కరెంటు సప్లై ఇవ్వమని అడిగారని చెప్పారు, వడ్డె గిరి 24 గంటల సప్లై కొరకు రేవల్లి గ్రామ వాస్తవ్యులైనటువంటి శివరాం రెడ్డి మరియు కొమ్మిడి రవీందర్ రెడ్డి కూడా చెప్పడం జరిగిందని, ఈ విషయంపై పై అధికారులను సంప్రదించి వారికి అతి త్వరలో 24 గంటల కరెంటు సప్లై వచ్చే విధంగా కృషి చేస్తాం

సమస్యలతో సర్కార్ బడులు

- విద్యార్థులను ఆడించడానికి ఒక పీటి కూడా లేరు.
- జీతాలు లేక అవస్థ పడుతున్న వంట మాస్టర్లు
- పలుచోట్ల శిథిలావస్థకు చేరిన భవనాలు





నవ తెలంగాణ -రేవల్లి

నాగపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల సమస్యలకు నిలయంగా మారుతున్నాయా? అంటే అవుననే వాదనాలు విని పిస్తున్నాయి. ఈ పాఠశాలలో విద్యార్థులు మొత్తం 118 విద్యానభ్యసిస్తుండగా, వీరిలో ఆడపిల్లలు 59 మంది కాగా మగ పిల్లలు 59 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ తరం విద్యార్థులు కంప్యూటర్ యుగంలో దూసుక పోతున్నామన్న మాట తప్ప, పాఠశాలలో విద్యను అందించే ఉపాధ్యాయులు నియమాకాలు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పాఠశాల ప్రారం భమై (మూడు నెలలు) కావస్తున్న ఇప్పటివరకు కొన్ని సబ్జెక్టుల బోధన ప్రారంభం కాలేదు. విద్యార్థులకు నాణమైన విద్యా అందాలంటే ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించడంతో పాటు, సబ్జెక్టులకు గాను ఉపాధ్యాయులు నియమించాల్సిన అవసరం ఉంది. ఈ పాఠశాల మొత్తం తొమ్మిదిగురు ఉపాధ్యాయులు ఉండవలసింది, నలుగురే ఉన్నారు. ఇంకా ఎందుకు ఈ ప్రభుత్వ పాఠశాలలు అవసరమా అని చేస్తున్న గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులు లేక,



ప్రైవేట్ బడులకు వెళుతున్న విద్యార్థులు

పిల్లల ముందు చూపు భవిష్యత్తు కోసం నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే. పాఠశాల లో ఉపాధ్యాయులు లేక చదువులపై పిల్లలు దృష్టి పెట్టలేకపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. తరగతి గదిలో ఒక విద్యార్థి కూడా లేకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలలను కాదని, అతి కష్టం మీద కూలీ పనులతో చేసిన డబ్బులతో ప్రైవేట్ స్కూళ్లలో పంపిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పిల్లల భవిష్యత్తుతో మాలాంటి నీరు పేదల కుటుంబాలతో ఆటలు ఆడ వద్దని గ్రామస్తులు మండిపడుతున్నారు.

పలుచోట్ల శిథిలావస్థకు చేరిన విద్యా మందిరం

కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నాశీకరమైన ఇసుక సిమెంట్ తో కట్టించిన పాఠశాల భవనం, కొద్ది రోజుల కాలంలోనే శిథిలవస్థకు చేరి (ఇనుప చువలాలు) తేలాయి. స్కూల్ పైన నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్, లీకేజీ కావడంతో వాటర్ వృథా అవుతున్నాయి. గట్టిగా గంటా " వర్షం కురిస్తే " ఏ వైపున స్లాబ్ పెచ్చులు పడుతాయోనని విద్యార్థులు టీచర్లు ఆందోళన చెందుతున్నారు. వానలకు గోడలు నానడంతో పకర పడుతున్నాయి. కొన్నిచోట్ల క్లాసులో పైకప్పు నుంచి వాన నీళ్లు పడుతున్నాయి. స్కూల్ భవనాన్ని కట్టినప్పుడు వేసిన పెయింట్ ఇప్పటివరకు స్కూలుకి పెయింట్ లేదు. వీటిని పట్టించుకునే నాధుడే లేకుండ పోయాడని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులను ఆడించడానికి ఒక పీటి కూడా లేరు.

పాఠశాలలోని గేమ్స్ కు సంబంధించిన వాలీబాల్, క్యారం బోర్డ్, కబడ్డీ, ఖో ఖో, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, క్రికెట్ ఆట వస్తువులు అన్నీ ఉన్నా, ఆడించడానికి ఒక పిటి కూడా లేరు. విద్యార్థులు ఆటలు ఆడడానికి, ఆడిపించడానికి మేము దూరమవుతున్నామని విద్యార్థులు తెలిపారు.

జీతాలు లేక అవస్థ పడుతున్న వంట మాస్టర్లు

మధ్యాహ్నం వేళలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న వంట మాస్టర్ లకు (ఆరు నెలల) నుంచి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఇంట్లో సరుకులు కొనడానికి వచ్చే జీతం రాకపోవడంతో షాపుల దగ్గర ఖాతా పెట్టవలసిన పరిస్థితి వచ్చిందని, బయట అప్పులు తెచ్చుకొని ఇంట్లో ఖర్చులు నడుపుకుంటున్నామని వంట మాస్టర్లు తెలిపారు.

లైబ్రరీ లేదు కానీ బుక్స్ ఉన్నాయి

పాఠశాలలోని ఒక లైబ్రరీ గది కూడా లేకపోవడంతో విద్యార్థులు తరగతి గదిలోనే లైబ్రరీ కి సంబంధించిన బుక్స్ చదవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. మాకు ఒక లైబ్రరీ గది గురించి అధికారులకు అడుగుతే పట్టించుకున్న నాథుడే లేరు. తరగతి గదిలలో ఉడక బోత పోసిన ఒక ఫ్యాన్ కూడా లేదు. మధ్యాహ్నం వేళలో కూర్చొని భోజనం చేయడానికి డైనింగ్ హాల్ లేదు. బాల్కన్ అరండల్లో, చెట్ల కింద కూర్చొని తిన్నవలసిన పరిస్థితి ఉంది. దీనిపైన అధికారులు గుర్తించి విద్యార్థులకు వసతులు కల్పించగలరని గ్రామస్తులు కోరుతున్నారు.

ధ్వంసం చేస్తున్న పూర్వ విద్యార్థులు

గడచిన బోనాల పండుగ, రాఖీ పండుగ సందర్భంగా పాఠశాలకు ప్రభుత్వం సెలవులు ఇవ్వడంతో, వంటగది రూమ్ లో రెండు గుడ్ల ట్రెలను పూర్వ విద్యార్థులు కాంపౌండ్ వాల్ గెట్ దుంకి, కిచెన్‌లో ఉన్న గుడ్లను రాళ్లతో పగలగొట్టారు. అలాగే విద్యార్థులు కూర్చొని చదువుతున్న హాలులో బండలు పగలగొట్టారు. ఇట్టి విషయంపై గ్రామస్తులు గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని విద్యార్థులు కోరారు.

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా గొడుగులు

నవతెలంగాణ -మదనాపురం

వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదని గొడుగులను పంపిణి చేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వడ్డె రాములు తెలిపారు.దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో మదనాపురం మండల కేంద్రంలో సోమవారం సంతకు వచ్చే వ్యాపారస్తులకు, ప్రజలకు,వృద్ధులకు, వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని గొడుగులను అందజేసినట్లు వడ్డె రాములు వెల్లడించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ వెంకట్ నారాయణ,రైతు బంధు మండల అధ్యక్షులు హనుమాన్ రావ్,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,తిర్మలాయ పల్లె సర్పంచ్ శారదకృష్ణ,పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,శ్రీను, రవికుమార్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలకు ఏ విధంగా అరికట్టాలి

- నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ కే మనోహర్



నవతెలంగాణ - నాగర్ కర్నూల్ డెస్క్

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కే మనోహర్ నాగర్ కర్నూల్ జిల్లా లో ఉన్న లకు సైబర్ నేరాల మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సైబర్ నేరాలకు ఏ విధంగా అరికట్టాలి , సైబర్ నేరాల గురించి పబ్లిక్ కి ఏ విధంగా అవగాహన కలిగించాలి అని తెలంగాణ రాష్ట్ర అంజనీ కుమార్ 2.న వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పినటువంటి కీలక సమాచారాన్ని అందరికీ చెప్పారు. ఈ సైబర్ నేరాల సమీక్షలో నాగర్ కర్నూల్ జిల్లా రామేశ్వర్, సైబర్ క్రైమ్ ఉమ మహేశ్వర్ రావు జిల్లా లో ఉన్న 9 మంది లతో పాటు ఐటీ కోర్ టీమ్ ఇంఛార్జి పాల్గొన్నారు..

ఆనంద్ కి ఘన సన్మానం..



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో చిన్ననాటి మిత్రులందరూ ఆత్మీయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఒక్కొక్కరి జీవన విధానాలపై, స్థిరపడ్డ అంశాలపై వివరించుకున్నారు. అనంతరం గ్రామంలో ఎన్నో యేండ్ల నుండి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆనంద్ ని శాలువాలతో ఘనంగా సత్కరించి కొనియాడారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ మండల నాయకులు వాకిట సత్యంతో పాటు దామోదర్, రాజు, సత్యం, జయచందర్ మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

వర్షాల కోసం దర్గాలో పూజలు

నవతెలంగాణ - మదనాపురం

వానలు పుష్కలంగా కురవాలని అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ప్రార్థనలు చేపట్టారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రజలు కొన్నూర్ గ్రామ సమీపంలోని పులి గుట్ట వద్ద ఉన్న దర్గా నుండి సోమవారం జలాలను తీసుకువచ్చి దుప్పల్లి మహబూబ్ సుభాని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తాము పండించిన పంటలు ఈ ఏటా నేలకొరిగాయని అలాంటి పరిస్థితులు రావద్దని భావిస్తూ దైవ చెంతకు బిందెలతో నీటిని తీసుకువచ్చి దర్గాలో పోసి ప్రార్థనలు చేస్తూ కడిగారు.

జాతీయకరాటే టోర్నీలో డ్రాగన్ షోటోకాన్ కు పతకాలు

- గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించిన గణేష్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

నారాయణపేట జిల్లా కేంద్రం లో ఆదివారం డ్రాగన్ షోటోకాన్ ఆధ్వర్యంలో జరిగిన 16వ జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు డ్రాగన్ కరాటే డూ మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షుడు ఎస్ కే.మోసీన్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినందించారు. ఈ సందర్భంగా మోసిన్ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే టోర్నీ లో అండర్ - 14 కుమితే విభాగంలో గణేష్ గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 6 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 5 మంది విద్యార్థులు రజత పతకాలు , 12 మంది విద్యార్థులు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ డూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్ , హైదరాబాద్ అర్బన్ అధ్యక్షుడు ఫహీం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.